


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అన్నమయ్య

పేజీలు 8

ఆదివారం | 12 అక్టోబర్ 2025




# శేషమాంబ పురంలో... కన్నీటి.. కష్టాలు..!

**-పది రోజులుగా తాగునీరు లేక అల్లాడుతున్న గ్రామ ప్రజలు**

**-నాకేం పట్టిందనే రీతిలో అధికారులు**

**-ఆగ్రహం వ్యక్తం చేస్తున్న గ్రామ ప్రజలు**

**రాజంపేట, మేజర్ న్యూస్:** వంకాయతో 64 రకాల వంటలు చేసి బ్రిటిష్ వాళ్ల చేత ఔరా ఏమి రుచి.. తినరా మైమరచి అంటూ వారి నుండి శభాష్ అనిపించుకున్న ఒకప్పటి అగ్రహారం (శేషమాంబ పురం) గ్రామ ప్రజలకు గత పది రోజులు నుండి తాగునీరు లేక అల్లాడుతున్నామని కన్నీటి వేదన వ్యక్తం చేస్తున్నారు గ్రామస్థులు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి ప్రభుత్వాలు, పాలకులు మారుతున్నప్పటికీ గ్రామీణ ప్రాంతాల ప్రజల సమస్యల మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందనంగా పరిస్థితి నెలకొంది.ఇందుకు నిదర్శనమే రాజంపేట మండల కేంద్రంలో ఉన్నటువంటి శేషమాంబ పురం అని చెప్పడంలో సందేహం లేదు. ఈ గ్రామ పంచాయతీలో సుమారు 150 కుటుంబాలకు తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై గ్రామ ప్రజలు గతంలో అనేకసార్లు సమస్యను పరిష్కరించాలని కోరుతూ అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ శాశ్వత పరిష్కారం చూపలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీంతో ప్రజలు నీటి కోసం బోరు బావులు వద్దకు వెళ్లి తెచ్చుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. ప్రధానంగా అధికారులు ప్రజలకు తాగునీటిని చెయ్యేరు నది నుండి పైప్లైన్ ద్వారా అందించేందుకు తాత్కాలిక ఏర్పాట్లు చేశారు. అయితే ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ఎగువ ప్రాంతంలో కురిసిన వరద నీరు చెయ్యేరు నది గుండా వరద నీరు పోవడంతో అక్కడే ఏర్పాటు చేసిన పైపులైన్లు కొట్టుకుపోయాయి. దీంతో చుట్టుపక్కలఉన్న దళిత వాడతోపాటు చాలా మందికి తాగునీరు లేక ఇబ్బంది పడుతున్నారు.

**మాకేం పట్టింది అంటున్న అధికారులు..**

ప్రజల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని గ్రామ ప్రజలకు అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందించవలసిన అధికారులు సమస్యలను పరిష్కరించడంలో విఫలమవుతున్నారు. శేషమాంబపురం గ్రామంలో ఉన్నటువంటి దళితవాడలో గత పది రోజుల నుండి నీరు లేక ప్రజలు అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్నారు. అధికారులు మాత్రం సమస్యను పరిష్కరించకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.

**జిల్లా కలెక్టర్‌గారు మా సమస్యలు తీర్చండి**

రాజంపేట మండల కేంద్రంలోని శేషమాంబ పురం గ్రామ పంచాయితీలో ఉన్నటువంటి ప్రధాన సమస్య త్రాగునీరు, వీధిలైట్లు సమస్యను సోమవారం జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తామని గ్రామ ప్రజలు అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. పది రోజుల నుండి 150 కుటుంబాలకు నీరు లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు మిగతా 2లో



# పదవిని బాధ్యతగా నిర్వహిస్తాం

**-మంచి చేసేందుకు నిరంతరం కృషి చేస్తాం**

**-టిడిపి బలోపేతానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాం**

**-నమ్మకాన్ని నిలబెట్టుకుంటాం**

**-రాజంపేట టిడిపి ఇన్చార్జ్ చమర్తిని సన్మానించిన మన్నూరు సొసైటీ నూతన చైర్మన్ ముల్లగూరి సుబ్రమణ్యం నాయుడు**

**రాజంపేట,మేజర్ న్యూస్:**తమకు ఇచ్చిన పదవిని బాధ్యతగా నిర్వహించి అటు పార్టీ కి,ఇటు ప్రభుత్వానికి మంచి పేరు తీసుకు వస్తామని మన్నూరు సొసైటీ నూతన చైర్మెన్ ముల్లగూరి సుబ్రమణ్యం నాయుడు తెలియజేశారు. శనివారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు రాజంపేట అసెంబ్లీ ఇంచార్జ్ మిగతా 2లో



# పంచాయతీ కార్యాలయం ఎవరి కోసం?

**-సర్పంచ్ అవసరాల కోసమా**

**-సర్పంచ్ ఆధీనంలో పంచాయతీ ఆఫీస్ తాళాలు**

**-బయటనే 104 వైద్య సేవలు**

**-నిద్రావస్థలో అధికారులు**

**ఒంటిమిట్ట,మేజర్ న్యూస్:** పంచాయతీ కార్యాలయాల పై పెత్తనంచేసే అధికారులు,నాయకులు వారి స్వార్థం కోసం ప్రజా సేవను కూడా పట్టించుకోవడం మిగతా 2లో



## దేవరకొండ భానుమూర్తి శర్మని కలిసిన చమర్తి సురేష్ రాజు



2లో



## గండ సుబ్బారెడ్డిని పరామర్శించిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరవ శ్రీధర్, ముక్కా వరలక్ష్మి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్:** రైల్వే కోడూరు మండలం వెంకటరెడ్డి పల్లి గ్రామానికి చెందిన ప్రస్తుతం తిరుపతిలో నివాసముంటున్న గండ రాజారెడ్డి తండ్రి సుబ్బారెడ్డి అస్వస్థతకు లోనయ్యారని తెలుసుకొని ప్రభుత్వ విప్ రైల్వే కోడూరు శాసనసభ్యులు అరవ శ్రీధర్ ,రైల్వేకోడూరు నియోజకవర్గం టిడిపి పార్టీ ఇంచార్జీ కడప అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ ముక్కా రూపానంద్ రెడ్డి సతీమణి శ్రీమతి ముక్కా వరలక్ష్మి ఆయన్ని పరామర్శించారు.వారి ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులతో మాట్లాడి ఆయన ధైర్యం చెప్పారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**పెద్దమండ్యం, మేజర్ న్యూస్:** పెద్దమండ్యం మండలం మందలవారిపల్లెకు చెందిన పెద్దేరు ప్రాజెక్టు వైస్ చైర్మన్ శివయ్య నాయుడు(52) దివాకర్(36) లు ద్విచక్ర వాహనంలో తంబళ్లపల్లెకు వస్తుండగా ఎగువ బోయిపల్లి వద్ద ప్రమాదానికి గురై ఇరువురికి తీవ్ర గాయాలయ్యాయి. తంబళ్లపల్లె ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రాథమిక చికిత్సలు నిర్వహించి మెరుగైన చికిత్స కోసం 108 వాహనం లో మదనపల్లి ఏరియా ఆసుపత్రి కు తరలించారు. శివయ్య నాయుడుకు తలకు బలమైన గాయాలు తగిలి పరిస్థితి విషమించడంతో తిరుపతికి తరలించారు.

## శేషమాంబ పురంలో..కన్నీటి.. కష్టాలు.!

**(మొదటి పేజీ తరువాయి)**పడుతున్నామని, అంతేకాకుండా రాత్రి వేళల్లో వీధి దీపాలు లేక పోవడంతో ఇంటి నుండి బయటకు రావాలంటే విష పురుగులతో ప్రాణాలను గుప్పెట్లో పెట్టుకుని రావాల్సి వస్తుందన్నారు. గ్రామ సమస్యలపై ఇప్పటికే అనేక మార్లు ఎంపీడీవో, ఇరిగేషన్ అధికారులు దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఏమాత్రం ప్రయోజనం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.

### సత్వరమే పనులు చేపడుతున్నాం : ఎంపీడీవో

శేషమాంబాపురం గ్రామపంచాయతీలో ప్రజలకు తాగునీటి సమస్య లేకుండా సత్వరమే చర్యలు చేపడుతున్నామని ఎంపీడీవో వరప్రసాద్ నేటి దిన పత్రిక సూర్య దినపత్రికతో అన్నారు. శాశ్వత పరిష్కారం కోసం రూ 20 లక్షల రూపాయలకు పనులు చేపడుతున్నామన్నారు. ఇప్పటికే చాలా వరకు పని పూర్తయిందని మరో 10 రోజుల్లో తాగునీటి ఫిల్టర్ ను అందుబాటులోకి తెస్తామన్నారు.

## పంచాయతీ కార్యాలయం ఎవరి కోసం?

**(మొదటి పేజీ తరువాయి)**లేదు. శనివారం ఒంటిమిట్ట మండలం కొండమాచుపల్లిలో 104 సేవలు బయటే నిర్వహించడం చూసి ఇదేమి విడ్డూరం అని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ ఆఫీస్ తాళంవేసి ఉండడంతో సర్పంచ్‌ని అడిగితే పంచాయతీ ఆఫీస్ తాళాలు ఇవ్వలేదనీ, అందుకు ఇలా బయట కూర్చొని వైద్య సేవలు అందిస్తున్నామని సిబ్బంది తెలియజేశారు. అసలు పంచాయతీ ఆఫీసు గ్రామములో నిర్మించేది గ్రామ ప్రజలకోసమా లేక సర్పంచ్ అవసరాల కోసమా అని, ప్రభుత్వం టిడిపి వున్నా కొండమాచుపల్లిలో వైసిపి నే పెత్తనం ఉండడం తో కావాలనే ఇలా చేశారనే ఆరోపణలు వస్తున్నాయి.మొత్తానికి పంచాయతీ కార్యాలయం తాళాలు తెరుచుకోకపోవడం తో శనివారం నాడు 104 వైద్య సేవలు పంచాయతీ ఆఫీస్ బయటనే ప్రజలకు అందించారు.

## దేవరకొండ భానుమూర్తి శర్మని కలిసిన చమర్తి సురేష్ రాజు

**రాజంపేట,మేజర్ న్యూస్:** ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రసిద్ధిగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యురాలిగా దేవరకొండ భానుమూర్తి శర్మ సతీమణి దేవరకొండ సంధ్యారాణి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేసారు. ఈ సందర్భంగా వారిని మర్యాదపూర్వకంగా కలిసి మదనపల్లె నియోజకవర్గ పరిశీలకులు,రాజంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్,యువ నాయకులు చమర్తి సురేష్ రాజు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చమర్తి సురేష్ రాజు మాట్లాడుతూ తమ ప్రాంతానికి చెందిన మహిళకి ట్రస్టు బోర్డు సభ్యురాలిగా అవకాశం కల్పించడం,హర్షణీయమని ఆకేపాడు ప్రాంతం నుంచి పార్టీకి మరింతగా రుణపడి ఉంటాము సురేష్ తెలియజేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబుకి, మంత్రి నారా లోకేష్ బాబుకి, నియోజకవర్గ ఇన్చార్జ్ చమర్తి జగన్ మోహన్ రాజు కి పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలోని ప్రతి రైతుకు ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యం

**-వ్యవసాయ ఉత్పాదకత పెంచడం, ఎక్కువ భూమిని సాగులోకి తీసుకురావడం, పంట రుణాలను రైతులందరికీ చేరవేయడం, లక్ష్యాలతో ఈ పథకం అమలవుతుంది**

**-జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్**





**రాయచోటి, మేజర్ న్యూస్:** ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన కార్యక్రమంతో అన్నమయ్య జిల్లాలోని ప్రతి రైతుకు ఆదాయం రెట్టింపు చేయడమే లక్ష్యమని, వ్యవసాయ ఉత్పాదకత పెంచడం ఎక్కువ భూమిని సాగులోకి తీసుకురావడం పంట రుణాలను రైతులందరికీ చేరవేయడమే లక్ష్యంగా ఈ పథకం అమలవుతుందని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ పేర్కొన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ శనివారం ఉదయం... దేశవ్యాప్తంగా 100 జిల్లాలలో ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. రాయచోటి కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాల్లో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రధానమంత్రి ప్రారంభ కార్యక్రమం అనంతరం ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి ధనధాన్య కృషి యోజన కార్యక్రమంలో ఎంపిక కాబడిన 100 ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాలలో అన్నమయ్య జిల్లా ఎంపిక కావడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యవసాయం, పాడి పరిశ్రమ, ఉద్యానవనం మరియు ఇతర అనుబంధ రంగాలు జిల్లాలో అభివృద్ధి చెందుతాయని ఆకాంక్షించారు. వ్యవసాయంలో తక్కువ ఉత్పాదకత, క్లిష్టతర వ్యవసాయ పరిస్థితులు మరియు సగటున తక్కువ వ్యవసాయ రుణాలు తీసుకునే పరిస్థితులు ఉండే కనీసం ఒక జిల్లాను ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాగా తీసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. వ్యవసాయం ఉత్పాదకత పెంపు, వాతావరణ పరిస్థితులకు అనుకూలంగా పంటల మార్పు మరియు సానుకూల వ్యవసాయ పద్ధతులను అనుకరించేలా చేయడం, పంచాయతీ మరియు బ్లాక్ స్థాయిలో పంట కోత అనంతరం పంట నిల్వకు అవసరమైన చర్యలు, నీటి వనరుల లభ్యతను పెంచడం, స్వల్ప మరియు దీర్ఘకాలిక రుణాల లభ్యత అనే 05 లక్ష్యాలతో ఈ పథకం అమలవుతుందన్నారు. కేవలం వ్యవసాయ శాఖ మాత్రమే కాకుండా గ్రామీణ అభివృద్ధి, సహకార, ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, పశు సంవర్ధక, పాడి, మత్స్య తదితర రంగాలకు నీతి ఆయోగ్ నాబార్డ్ తదితర శాఖలు మరియు రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో ఆకాంక్షిత వ్యవసాయ జిల్లాలలో రైతుల జీవితాలను మెరుగుపరచడానికి కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. అన్నమయ్య జిల్లాలో కేవలం 16 శాతం మాత్రమే సాగు చేయబడిందని, దీనికి ప్రధాన కారణం వర్షాలు సకాలంలో పడకపోవడం వల్ల అని పేర్కొన్నారు. ఎకరాకు వచ్చే ఉత్పాదకత మన జిల్లాలో తక్కువగా ఉందని గోదావరి జిల్లాలలో ఉత్పాదకత ఎక్కువగా ఉంటుందన్నారు. గోదావరి జిల్లాలలో సంవత్సరానికి మూడు పంటలు వస్తాయని మన అన్నమయ్య జిల్లాలో సంవత్సరానికి ఒక పంట రావడం కూడా కష్టం అవుతుందన్నారు. బ్యాంకుల నుండి పంట రుణాలు తీసుకునేవారు మన జిల్లాలో తక్కువగా ఉన్నారని, బ్యాంకులు అందించే సదుపాయాన్ని ఎక్కువమంది రైతులు వినియోగించుకోలేకపోతున్నారన్నారు. ఈ ముఖ్యమైన సమస్యలను పరిష్కరించే విధంగా ప్రధానమంత్రి తన ధాన్య కృషి యోజన కార్యక్రమం అమలవుతుందని పేర్కొన్నారు. అంతేకాకుండా జిల్లాలో మూడు వేలకుపైగా చిన్న తరహా చెరువులు ఉన్నాయని వీటిని అభివృద్ధి చేయడం, వర్షం వచ్చినప్పుడు ఈ ట్యాంకులన్నిటిని నింపడం ఈ పథకంలో భాగమన్నారు. ఈ పథకం ద్వారా అన్ని మండలాలలో కోల్డ్ స్టోరేజ్ సదుపాయాలను నిర్మించడం జరుగుతుందన్నారు. రైతులు పంటకు వాడే యూరియా ఎక్కువగా ఉండకుండా సుస్థిరమైన వ్యవసాయాన్ని ప్రోత్సహించడం కూడా ఇందులో భాగమన్నారు. హెచ్ ఎన్ ఎస్ ఎస్ ద్వారా మరింత భూమి సాగులోకి వస్తుందని, దీనికి అదనంగా ఈ కార్యక్రమం జోడైతే జిల్లాలోని రైతులందరికీ ఆదాయం రెట్టింపు అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి (ఇన్చార్జ్) మజీద్ అహ్మద్, జిల్లా ఉద్యాన కొన శాఖ అధికారి సుభాషిని, పిడి ఏపీఎమ్ఐపి లక్ష్మీ ప్రసన్న, జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి గుణశేఖర్, నాబార్డ్ అధికారి విజయ విహారి, ఎల్డీఎం ఆంజనేయులు, జిల్లా సహకార శాఖ అధికారి గురు ప్రకాష్, మత్స్యశాఖ అధికారి సుశ్మిత, జిల్లా సాగునీటి శాఖ అధికారి సాయిరాం ప్రసాద్, ప్రకృతి వ్యవసాయ రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పదవిని బాధ్యతగా నిర్వహిస్తాం



**(మొదటి పేజీ తరువాయి)**చమర్తి జగన్ మోహన్‌రాజుని రాజంపేట పట్టణం కు చెందిన మన్నూరు సొసైటీ నూతన చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు మరియు రాజంపేట తెలుగు తమ్ముళ్లు కలిసి ఘనంగా సన్మానించారు. అనంతరం సింగల్ విండో చైర్మన్ ముల్లగూరి సుబ్రహ్మణ్యం నాయుడు మాట్లాడుతూ నాకు ఈ పదవి రావడానికి సహకరించిన రాజంపేట అసెంబ్లీ టిడిపి ఇంచార్జ్ చమర్తి కి మరియు కూటమి ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలియజేశారు. అంతేకాకుండా రాజంపేటలో మమ్ములను గుర్తించి పదవులు అందించడం చాలా సంతోషంగా ఉందని కూటమి ప్రభుత్వంలో మా పదవికి మంచి పేరు తీసుకువస్తామని అలాగే పార్టీ కోసం నిరంతరం కష్టపడి పనిచేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాజంపేట టిడిపి రూరల్ అధ్యక్షుడు గన్నె సుబ్బ నరసయ్య నాయుడు, మాజి మండల ప్రెసిడెంట్ సన్నపనేని బాపనయ్య నాయుడు, వెంకటేశ్వర్ల నాయుడు, కమ్మ సంఘం జిల్లా అధ్యక్షులు శివ నారాయణ చౌదరి, బీసీ రాష్ట్ర కార్యదర్శి కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు గీతాంజలి రమణ, దగ్గుపాటి నవీన్, మాజీ మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ నాయుడు, వెంకటేశ్వర్ల నాయుడు, మేడి కొండు రవి నాయుడు, దగ్గుపాటి రవి, లక్ష్మీనారాయణ, కళాధర్, చల్లా సుధాకర్, శ్రీనివాసరాజు, నల్లపనేని సురేంద్ర, రమేష్ తలిసేట్టి, కిషోర్, గుణకళ చిన్న, శ్రీనివాసుల నాయుడు, పలువురు టిడిపి ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఘనంగా మాజీ మంత్రి పెద్దిరెడ్డి పుట్టినరోజు వేడుకలు



**కలికిరి మేజర్ న్యూస్:** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టినరోజు వేడుకలు కలికిరి ఎన్ఎస్ కళ్యాణమండపం ఆవరణంలో వైసిపి నాయకులు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పుట్టినరోజు సందర్భంగా కలికిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ చింతల రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్ఎస్ కల్యాణ మండపం సమీపం నందు భారీ కేక్ కట్ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకొని నిత్యం ప్రజలకు సేవలు అందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో మండల గ్రామ కమిటీ అధ్యక్షుడు హనీఫ్, శివాజీ, మధు రెడ్డి, ఎస్ టీడీ హరి, వెంకట పతి, మల తోటి నరేష్, శామ్యూల్, సర్పంచులు గంగయ్య, ఇస్తాయాక్ అహ్మద్, ధనుంజయ రిజవాన్, మురళీనాథ్ రెడ్డి, వాహిద్, ద్వారకానాథ్ రెడ్డి, సతీష్, చిన్న రెడ్డప్ప రెడ్డి, జావీద్, వేణుగోపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పేదప్రజల ఆపద్బాంధవుడు మాజీ మంత్రి పెద్దిరెడ్డి

### - మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి వెల్లడి



**వాల్మీకిపురం,మేజర్ న్యూస్ :** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పేదల పాలిట ఆపద్బాంధవుడని పీలేరు మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం స్థానిక వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి కేక్ కోసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆధ్యాత్మిక,ప్రజాసేవల విషయంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబానికి ఎవరు సాటి రారని,ఎన్నికలు,రాజకీయాల తో సంబంధం లేకుండా ఈ కుటుంబం నిత్యం ప్రజాసేవలో తరిస్తోందన్నారు.ప్రధానంగా వైసీపీలో తాను రెండు పర్యాయాలు ఎమ్మెల్యే కావడానికి,తన రాజకీయ ఎదుగుదలకు మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబ సహాయాన్ని మరువలేనన్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలోనే కాకుండా రాయలసీమ జిల్లాలు సహా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో విశేష ఆదరణ,పట్టు కలిగిన పెద్దిరెడ్డి కుటుంబాన్ని టీడీపీ ముఖ్య నేతలు టార్గెట్ గా చేసుకొని అక్రమ కేసులు,అరెస్టులతో ఇబ్బందులు పెడుతున్నా ఏమాత్రం చెక్కుచెదరకుండా ఎదుర్కొంటూ ప్రజల పక్షాన నిలిచిందన్నారు.ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మాసూమ్ రఫీ,మండల వైసీపీ అధ్యక్షుడు పులి శివారెడ్డి, రాష్ట్ర ఉర్దూ అకాడమీ మాజీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్,నాయకులు నరసింహారెడ్డి, ఆనంద్, శ్రీధర్ రాయల్,సురేష్ కుమార్ రెడ్డి,మదన్ మోహన్ రెడ్డి,మహబూబ్ బాషా,రవి, రాజబాబు, షామీర్,శ్రీనివాసులు, రమణ,చలపతి,సత్యపాల్ రెడ్డి,ఇర్ఫాన్,విశ్వనాథ్ పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఇద్దరి అరెస్ట్

**కె.వి.పల్లి మేజర్ న్యూస్:** కె.వి.పల్లి మండలం గర్నిమిట్ట పంచాయతీ పరిధిలోని మిర్రండ్ల వారి పల్లి గుట్ట వద్ద పేకాట ఆడుతున్న కొంతమందిని గుర్తించినట్లు కె.వి. పల్లి ఎస్ఐ చిన్న రెడ్డప్ప తెలిపారు.వారిలో కొంతమంది పారిపోగా ఇద్దరిని పోలీసులు పట్టుకున్నారు. దాడి సమయంలో నిందితుల వద్ద నుంచి రూ.6,000 నగదు, రెండు మొబైల్ ఫోన్లు, రెండు మోటార్ బైకులు మరియు 52 పేకముక్కలను స్వాధీనం చేసుకున్నట్లు కె.వి.పల్లి సబ్ఇన్స్పెక్టర్ వి. చిన్నరెడ్డప్ప తెలిపారు. ఈ ఘటనపై గేమింగ్ యాక్ట్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు ఆయన చెప్పారు. అలాగే గ్రామాల్లో ఇలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలు పేకాట వంటి నేరపూరిత కార్యకలాపాలను నిరోధించడంలో పోలీసులకు సహకరించాలని ఎస్ఐ తెలిపారు.







## చమర్తిని సన్మానించిన సిద్ధవటం సొసైటీ నూతన చైర్మన్





### -శ్రీనిత్యపూజ స్వామి దేవస్థానం చైర్మన్
### -ఇచ్చిన పదవులకు న్యాయం చేస్తాం,,,
### -సహకరించిన వారికి ధన్యవాదములు

**సిద్ధవటం,మేజర్ న్యూస్:**కొత్తగా సిద్ధవటం మండలంలో వివిధ పదవులు పొందిన చైర్మన్లు,డైరెక్టర్లు మర్యాద పూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు.శనివారం రాజంపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయము నందు సిద్ధవటం మండలానికి చెందిన నూతన చైర్మన్లు మరియు అనుబంధ కమిటీ సభ్యులు మండల తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు ఆధ్వర్యంలో రాజంపేట తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ ఇంచార్జ్ జగన్మోహన్ రాజుకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సిద్ధవటం మండల సింగల్ విండో చైర్మన్ దారపునేని దశరథ రామానాయుడు, శ్రీ నిత్య పూజ స్వామి దేవస్థానం చైర్మన్ జంగిటి రాజేంద్రప్రసాద్ యాదవ్ మరియు వారి బృందం మాట్లాడుతూ మాకు ఈ పదవులు రావడానికి సహకరించిన తెలుగుదేశం పార్టీ రాజంపేట ఇన్చార్జి జగన్మోహన్ రాజు గారికి,టిడిపి అధిష్టానం కు కృతజ్ఞతలు తెలియజేశారు.టిడిపి లో కష్టపడ్డ నాయకులను గుర్తించి పదవులు అందించడం చాలా ఆనందంగా ఉందని,మంచిగా పని చేసి పార్టీ కి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకువస్తామని అలాగే పార్టీ నీ బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకుంటూ నిరంతరం పార్టీ కోసం పని చేస్తామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శనివారం మోహన్ రెడ్డి, రాష్ట్ర డైరెక్టర్ డాక్టర్ నాగూర్ వీరభద్రుడు, రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వహణ కార్యదర్శి, కాడే శ్రీనివాసులు నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ జవహర్ భాష, పెద్దపల్లి గ్రామ సర్పంచ్ ప్రతినిధి కుర్ర ప్రతాప్ నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, మాజీ మండల కన్వీనర్ మామిడి సుబ్బారెడ్డి, మండల బీసీ నాయకులు పుత్తబాబు, వీరనాల రామచంద్ర,మాజీ సర్పంచ్ సుబ్బారెడ్డి, కృష్ణారెడ్డి, మల్లికార్జున్ రెడ్డి , పాలకొండయ్య యాదవ్, రమణ యాదవ్, రమణ, హరి ప్రసాదు, మామిడి రమణారెడ్డి , మురళి, తదితరులు టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



## పాడి పశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపండి : పశువైద్యాధికారి విక్రం రెడ్డి

ములకలచెరువు,మేజర్ న్యూస్ అక్టోబర్ 11: తంబళ్లపల్లె మండలంలో శనివారం పాడి రైతులు పశువులకు సోకే అంటు వ్యాధుల నివారణకు సకాలంలో వైద్యం చేయించుకోవాలని మండల పశువైద్యాధికారి విక్రం రెడ్డి సూచించారు. ఆయన మండలంలోని కోసువారిపల్లి పంచాయతీ సి.కే దయ్యాలవారిపల్లి లో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లోని 77 పశువులకు గాలికుంటు టీకాలు, బూటాక్స్ పిచికారి, 27 పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స, 32 పెయ్య దూడలకు నట్టల నివారణ మందులు తాపించడం జరిగింది. డాక్టర్ విక్రమ్ రెడ్డి రైతులతో మాట్లాడుతూ జీవనాధారమైన పాడి పశువుల ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపాలని వ్యాధుల పట్ల పశువైద్య సిబ్బంది ఎల్లవేళలా అందుబాటులో ఉంటారని రైతులు సహకరించాలన్నారు. పాడి రైతులకు ప్రభుత్వ పథకాల గురించి వివరించి సద్వినియోగం చేసుకోవాలని అవగాహన కల్పించారు. ఈ ఉచిత పశువైద్య శిబిరంలో అంబులెన్స్ వెటర్నరీ డాక్టర్ ఇందు, కోసువారిపల్లి జే.వి.ఓ శ్రీనాథ్,



పశు వైద్య సిబ్బంది శివ నాయక్, పూర్ణిమ, జనార్ధన్, పాడి రైతులు పాల్గొన్నారు.

## రెడ్ క్రాస్ అన్నమయ్య జిల్లా వైస్ చైర్మన్‌గా డాక్టర్ వేణుగోపాల్



**చిట్వేలి, మేజర్ న్యూస్:** ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అన్నమయ్య జిల్లా వైస్ చైర్మన్, గా చిట్వేలి,కి చెందిన శతాధిక రక్తదాత డాక్టర్ దొండ్లవాగు వేణుగోపాల్, నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం రాయచోటి,లో జరిగిన కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్, కమిటీ సభ్యులతో ప్రమాణం చేయించారు.నూతన విభజిత జిల్లా ఏర్పాటు జరిగినా రెడ్ క్రాస్ సొసైటీ శాఖను ఏర్పాటు చేసి తొలిసారిగా కమిటీ సభ్యులచేత ప్రమాణం చేయించారు. ఈసందర్భంగా వైస్ చైర్మన్ వేణుగోపాల్ మాట్లాడుతూ జిల్లాలో రెడ్ క్రాస్ సేవలను విస్తృతం చేసేందుకు కృషి




చేయడంతో పాటు చిట్వేలి వంటి మారుమూల ప్రాంతాల్లో సేవలను అందుబాటులోకి తేవడం,రక్తదాతలను పెంచడం వంటి కార్యక్రమాలు బాధ్యతతో నిర్వర్తిస్తానని తెలిపారు.మిత్రులు, కుటుంబ సభ్యులు వేణుగోపాల్ నియామకం పట్ల అభినందనలు తెలిపారు.

# అనంతపురంలో వైఎస్సార్సీపీ ముఖ్యనాయకుల కీలక సమావేశం



– హాజరైన అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్ కుమార్ రెడ్డి

**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా వైఎస్సార్సీపీ ముఖ్యనాయకుల క్రియాశీలక సమావేశం శనివారం జరిగింది.ఈ సమావేశానికి అన్నమయ్య జిల్లా మదనపల్లి పట్టణానికి చెందిన వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి,అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు బి.నరేష్ కుమార్ రెడ్డి హాజరుకాగా వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి,సమన్వయకర్తలు శైలజనాథ్,తలారి రంగయ్య,విశ్వేశ్వర రెడ్డి,రాష్ట్ర కార్యదర్శులు (అనంతపురం పార్లమెంట్) ఎల్ఎం మోహన్ రెడ్డి,నార్పల సత్యనారాయణరెడ్డి,రమేష్ రెడ్డి,బోయ తిప్పేస్వామి,మహేంద్ర నాథ్ రెడ్డి విచేశారు.ప్రభుత్వ మెడికల్ కళాశాల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టిన కోటి సంతకాల ప్రజాఉద్యమంపై సమాలోచనలు చేశారు.గ్రామ,మండల,నియోజకవర్గ,జిల్లాస్థాయిలో చేపట్టాల్సిన కార్యక్రమాలపై నేతలకు నరేష్ కుమార్ రెడ్డి సూచనలు చేశారు.ఈనెల 28వ తేదీన నియోజకవర్గ కేంద్రాల్లో చేపట్టే ర్యాలీలలో అందరిని భాగస్వామ్యం చేయాలని నిర్ణయించారు.నవంబర్ 12వ తేదీన అనంతపురం జిల్లా కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ చేపట్టేలా కార్యాచరణ తయారు చేసుకోవాలన్నారు.గ్రామస్థాయి నుంచి పార్టీ కమిటీలు త్వరగా పూర్తి చేయాలన్నారు.ప్రజా ఉద్య మంలో సంతకాలసేకరణ,రచ్చబండకార్యక్రమాల నిర్వ హణపై నాయకులు చర్చించారు.కోటి స ంతకాల సేకరణ కార్యక్రమంలో పార్టీ అనుబంధ సంఘాలు వ్యవహరించేలాచూడాలన్నారు. అందరూ సమిష్టిగా పనిచేసికార్యక్రమాన్నివిజయవంతంచేయాలని పిల పునిచ్చారు.కూటమి ప్రభుత్వంపై ఏడాదిన్నర లోనే తీవ్రమైన ప్రజా వ్యతిరేకత,మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణవల్లకలిగే నష్టాలను గ్రామస్థాయి ను ంచిప్రజలకు వివరించాలని నిర్ణయం తీసుకున్నారు.

# ప్రజల శ్రేయస్సుకు పరితపిస్తున్న నాయకుడు మాజీ మంత్రి పెద్దిరెడ్డి

■ వైకాపా స్టేట్ మైనారిటీ సెక్రటరీ ఎస్.ఏ కరీముల్లా ■ 14వ వార్డులో ఘనంగా పెద్దాయన జన్మదిన వేడుకలు

**మదనపల్లె టౌన్,మేజర్న్యూస్ :** వైఎస్ఆర్సిపి రీజనల్ కో–ఆర్డినేటర్,మాజీ మంత్రి ప్రజల అభిమాన నాయకుడని వైకాపా రాష్ట్ర మైనార్టీ కార్యదర్శి ఎస్.ఎ.కరీముల్లా పేర్కొన్నారు.శనివారం 14వ వార్డులో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి జన్మదిన వేడుకలను ఎస్.ఏ. కరీముల్లా, కౌన్సిలర్ షేక్ షబానాల సంయుక్త ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు.ఇందులో భాగంగా కేక్ కట్ చేసి,స్థానిక ప్రజలకు కేక్,స్వీట్స్ పంచిపెట్టి పెద్దాయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్.ఏ.కరీముల్లా మాట్లాడుతూ ఉమ్మడి చిత్తూరు జిల్లాతోపాటు రాయలసీమ జిల్లాల



రాజకీయాలలో మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డికి ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు.వైకాపా అధికారంలో ఉన్నప్పుడు అప్పటి సీఎం జగన్మోహన్ రెడ్డితో కలిసి రాష్ట్ర అభివృద్ధికి ఎంతో కృషి చేశారని కొని యాడారు.రాజకియాల్లో ఆయనకి సుదీర్ఘ అను భవం ఉందని,భవిష్యత్తు రాజకీయాల్లో ఆయన ప్రజల మనస్సును గెలుచుకుని మరిన్ని అత్యున్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.అలాగే రానున్న రోజుల్లో వైఎస్ఆర్సిపికి పూర్వవైభవం తీసుకురావడం పెద్దిరెడ్డి నాయకత్వంతోనే సాధ్యమ న్నారు.నిరంతరం ప్రజా సంక్షేమానికై పరితపించే పెద్దిరెడ్డి కలియుగ ఆరాధ్య దైవం శ్రీ వేంకటేశ్వర స్వామి ఆశీస్సులతో ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని,భవిష్యత్తులో ఉన్నత పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో 14 వార్డు కౌన్సిలర్ షేక్ షబానా, వార్డుప్రజలు మహిళలు,అభిమానులు పాల్గొన్నారు.

# వెలుగు సంస్థలో ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం



– హాజరైన ప్రముఖ మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రాధిక

**మదనపల్లె రూరల్,మేజర్న్యూస్ :** అమ్మచెరువుమిట్ట నందు గల వెలుగు సంస్థలో దివ్యాంగులు,వృద్ధులు మధ్య ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం ఘనంగా నిర్వహించుకున్నారు. శనివారం వెలుగు ప్రిన్సిపాల్ లీనా కుమారి అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మానసిక వైద్య నిపుణులు డాక్టర్ రాధిక,విచ్చేయగా చిన్నారులు పుష్పగుచ్చాలు,కరతాల ధ్వనులతో ఆహ్వానించారు.అనంతరం ప్రిన్సిపాల్ లీనాకుమారి మాట్లాడుతూ మినిస్ట్రీ అఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్,గవర్నమెంట్ అఫ్ ఇండియా వారి ఆదేశాల మేరకు ప్రపంచం మానసిక దినోత్సవాన్ని వెలుగు ప్రాంగణంలో జరుపుకుంటున్నామని తెలిపారు.1992 నుండి ప్రపంచ మానసిక ఆరోగ్య దినోత్సవం అక్టోబర్ 10న జరుపుకుంటున్నామని గుర్తుచేశారు.డాక్టర్ రాధిక మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి మానసిక ఆరోగ్యం ఎంతో అవసరమని, మారుతున్నకాలంతోమానసికరోగులు గణన నీయం గా పెరిగిపోతున్నారని, ఒంటరితనం, డిప్రెషన్ బారిన పడి,ప్రాణాలను కోల్పోతున్నారని తెలిపారు. నేడు అన్నిటికి మందులు అందుబాటులో ఉన్నా యని, వెలుగు సంస్థతో తనకున్న అనుబంధాన్ని అందరితో పంచుకున్నారు.రకరకాల మానసిక రుగ్మతలతో బాధపడుతున్న ఇంత మంది చిన్నారు లను అక్కున చేర్చుకుని వారికి కావాల్సిన మందు లను,విద్యను,సేవలనుఅందజేస్తున్నవెలుగు సంస్థను కొనియాడారు.వెలుగు కన్వీనర్ భాగ్యలక్ష్మి మాట్లాడు తూ మానసిక ఆరోగ్యానికి మెడిటేషన్ తో మానసిక ప్రశాంతత సాధ్యమన్నారు. కార్యక్రమంలో సోషల్ వర్కర్గీత,వార్డెన్స్వీటీ,వెలుగుసిబ్బంది పాల్గొన్నారు.

# కన్నులపండుగలా మాజీ మంత్రి పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు

■ సంబరాలు చేసుకున్న వైఎస్ఆర్సిపి శ్రేణులు ■ హాజరైన వైసీపి సమాన్వయకర్త నిస్సార్ అహ్మద్



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** వైఎస్సార్సీపి రీజనల్ కో–ఆర్డినేటర్,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం మదనపల్లెలో కన్నుల పండుగలా జరిగాయి.శనివారం పట్టణం లోని అవెన్యూ రోడ్డులోని వైకాపా కార్యాలయం వద్ద మదనపల్లి నియోజకవర్గం వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు హర్షవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలకు నియోజకవర్గం సమన్వ యకర్త ఎస్.నిస్సార్ అహ్మద్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ షమీమ్ అస్లాం,మునిసిపల్ చైర్ పర్సన్ వి.మనూజా రెడ్డి,వైస్ చైర్మన్ నూర్ అజాంలు విచ్చేశారు. ఇం దులో భాగంగా కేక్ కట్ చేసి పెద్దాయనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంద ర్భంగా నిస్సార్ అహ్మద్ మాట్లాడుతూ పేద ప్రజల సేవే పరమావధిగా సేవలు చేసే మా పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి చిరకాలం ప్రజాసేవలో వుండాలని ఆకాంక్షించారు.పిలిస్తే పలికే నాయ కుడుగా,నాయకులు,కార్యకర్తల కోసం నడిచి వచ్చే దేవుడుగా అభివర్ణించారు. 40 సంవత్సరాలుగా ప్రజాసేవలో ఓటమి ఎరుగని నాయకుడుగా నిలిచిపోయాడని కొనియాడారు.ప్రతిపక్షంలో వున్న ప్పుడు ఎవరూ ఎన్ని ఇబ్బం దులు పెట్టినా చిరు నవ్వుతో ఎదుర్కొని నిలబడిన ధీరుడన్నారు. పెద్దా యననాయకత్వంలోపనిచేయడంఅదృష్టం అన్నారు. కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీవెంకటేశ్వర స్వామి, అల్లా,జీసస్ ఆశీస్సులు ఎల్లప్పుడూ ఆయనపైన వుండాలని,నిండు నూరేళ్ళ ఆయురా రోగ్యలతో, సుఖసంతో షాలతో వుండాలని ఆకాం క్షించారు. అనంతరం ప్రజలకు పెద్దఎత్తున అన్న దాన కార్యక్ర మం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వీఎస్ రెడ్డి,రఘునాథ రెడ్డి,దండాల రవిచంద్రా రెడ్డి, వెలుగు చంద్ర,శీలం రమేష్,షేక్ ఇర్ఫాన్, ఆవుల మల్లికార్జున,నిమ్మనపల్లె రామ్మోహన్ రెడ్డి, చిప్పిలి చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కౌన్సిలర్లు ఈశ్వర్ నాయక్, శ్రీనివాసులు రామిశెట్టి శివయ్య,కొత్తపల్లి మహేష్ బాబు,హబీబ్,సుధాకర్,తాలేసుబ్రహ్మణ్యం, యువ నాయకులుపవన్తేజ,అశోక్రాయల్, చరణ్, ఆంజ నేయులు,శారదారెడ్డి,వైజయంతిరెడ్డి,ఎస్సీసెల్ ముని సిపల్ఏరియాసెక్రటరీనాగమణి, అమ్మజాన్, షమ, మంజులపెద్దఎత్తునవైసిపీకార్యకర్తలు పాల్గొన్నారు.



# త్రుటిలో తప్పిన పెను ప్రమాదం

స్వల్ప గాయాలతో బయటపడిన బస్సు కండక్టర్




**ఒంటిమిట్ట,మేజర్న్యూస్ :** ఆంధ్ర భద్రాద్రిగా పేరుగాంచిన ఏకశిలా నగరం ఒంటిమిట్ట చెరువు కట్టమీద వెలసిన వీరాంజనేయ స్వామి గుడి దగ్గరశనివారం ఉదయం విషాదం చోటుచేసుకుంది.మండల కేంద్రంలోని కడప చెన్నై జాతీయ రహదారిపై ఆగి ఉన్న లారీని వెనుకవైపు నుండి ఢీకొట్టిన ఆర్టీసీ బస్సు. స్థానికుల వివరాల మేరకు.. కడప నుండి తిరుపతికి వెళుతున్న ఆర్టీసీ బస్సు వీరాంజనేయ స్వామి గుడి వద్దకు రాగానే లారీని తప్పించబోయి ఆగి ఉన్న లారీని ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో కండక్టర్ యంగముని(62) చెయ్యి విరిగి రక్త గాయం అయింది. జాతీయ రహదారి ఒంటిమిట్ట వీరాంజనేయ స్వామి ఆలయం దగ్గర హైవే విశాలంగా లేని కారణంగానే ప్రమాదాలు ఒంటిమిట్ట ప్రజలు అంటున్నారు.



# ఇసుక ట్రాక్టర్ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

**సుండుపల్లె మేజర్న్యూస్ :** అన్నమయ్య జిల్లా సుండుపల్లి మండలం మాచి రెడ్డి గారిపల్లి పంచాయతీ మిట్టబిడికి కాలనీలో శనివారం మధ్యా హ్నం ప్రమాదం జరిగింది. వ్యక్తి నాగేశ్వర నాయక్ గోళ్లు మేపుతుండగా వెనక నుంచి వచ్చిన ఇసుక ట్రాక్టర్ అతన్ని ఢీకొట్టింది. గోళ్లు ట్రాక్టర్కు అడ్డు రావడంతో వాటిని తోలడానికి వెళ్లిన సమయంలో ఈ ప్రమాదం జరిగింది. నాగేశ్వర నాయక్ తీవ్రంగా గాయపడ్డాడు. సమాచారం అందుకున్న సుండుపల్లి పోలీసులు అక్కడికి వెళ్లి కేసు నమోదు చేశారు. ట్రాక్టర్ డ్రైవర్ను అదుపులోకి తీసుకున్నారు.

# కాంగ్రెస్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా వెంకటసుబ్బయ్య

**వీరబల్లి, మేజర్న్యూస్ :** మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా గడికోట ప్రాం తానికి చెందిన వెంకటసుబ్బయ్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆయన శనివారం పత్రిక విలేకరులతో మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీ న రాయ చోటిలోఓటుచోర్గద్దెచోడ్ అనే నినాదంతో కాంగ్రెస్ చేపట్టిన కార్యక్రమము జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో తనను మండల ఎస్సీ సెల్ చైర్మన్గా నియమించడం జరిగింది అన్నారు. తనకు ఈ పదవి రావ డానికిగాను కృషిచేసినరాష్ట్రఎస్సీ సెల్ కన్వీనర్ నల్ల కదిరిగాళ్ల శాంతయ్య, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు గాజుల భాస్కర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు దుగ్గనపల్లి సురేంద్ర రెడ్డి, రాజంపేట నియోజకవర్గ చైర్మన్ పూల భాస్కర్, రాజంపేట నియోజకవర్గ ఎస్సీ సెల్ చైర్మన్, కాల్వపల్లి భాస్కర్, రాజంపేట నియోజక వర్గ వైస్ చైర్మన్ కంపా జనార్ధన్, వీరబల్లి మండలం అధ్యక్షులు రెడ్డయ్యా రోజులకుప్రత్యేకధన్యవాదాలుతెలిపారు.భవిష్యత్తులో పార్టీని బలోపేతం చేసే ందుకు తాను మరింత కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.



# రెడ్ క్రాస్ సేవలు ప్రశంసనీయం

▪ మానవతా సేవే రెడ్ క్రాస్ ధ్యేయం ▪ డిఆర్ఓ మధుసూదన్ రావు వెల్లడి



**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్ :** మానవతా సేవే రెడ్ క్రాస్ ధ్యేయమని, సేవా భావంతో పనిచేస్తున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సేవలు ప్రశంసనీయ మని డిఆర్వో మధుసూదన్ రావు తెలిపారు. శనివారం ఉదయం మాసాపేటలోని సాయి శుభా కళ్యాణమండపంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ వార్షిక సాధారణ సమావేశాన్ని జిల్లా రెవెన్యూ అధికారి మధుసూదన్ రావు అధ్యక్షతన నిర్వహించారు. తొలుత రెడ్ క్రాస్ వ్యవస్థాపకుడు జీన్ హెన్రీ డ్యూనంట్ చిత్రపటానికి రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులతో కలిసి డిఆర్ఓ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాజిక సేవ చేయాలనే ప్రతి ఒక్కరు రెడ్ క్రాస్ సభ్యత్వాన్ని తీసుకోవాల న్నారు. అన్నమయ్య జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ వారు కరుణ, నిబద్ధతతో మానవ సేవ అనే రెడ్ క్రాస్ ధ్యేయాన్ని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. అందరి సహకారంతో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అన్నమయ్య జిల్లా శాఖను ఆదర్శంగా తీర్చి దిద్దుతామన్నారు. నూతన కార్యవర్గం ఏర్పాటు : సమావేశం అనంతరం అన్నమయ్య జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు 11 మందితో నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. తరువాత చైర్మన్, వైస్ చైర్మన్, ట్రెజరర్ ను ఎన్నుకున్నారు. రాష్ట్ర పాలకమండలి సభ్యులు రవి ప్రకాష్ ఎన్నికల పరిశీలకుడిగా హాజరై ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించారు. ఎన్నిక అనంతరం ఇండియన్ రెడ్ క్రాస్‌సొసైటీ11 మంది సభ్యులచే డిఆర్ఓ ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కార్యవర్గానికి, రాష్ట్ర కార్యవర్గ కమిటీ సభ్యులుగా ఎంపికైన రాజ శేఖర్ రెడ్డి కి డిఆర్ఓ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలోమదనపల్లిడివిజన్‌రెడ్ క్రాస్ సెక్రెటరీ శ్రీనివాసులు,భరతమాత స్ఫూర్తి కేంద్రం సభ్యులు గోవర్ధన్,గురవయ్య,కౌన్సిలర్‌చంద్రశేఖర్, ఇండి యన్‌రెడ్‌క్రాస్‌సొసైటీసభ్యులు, సాయి ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## శ్రీశైలం వెళ్ళుటకు బస్సు కొరకు వినతి



**రాజంపేట, మేజర్‌న్యూస్:** రాజంపేట ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని శ్రీశైలం వెళ్ళు భక్తుల కొరకు రాజంపేట నుండి శ్రీశైలం కు ఆర్టీసీ బస్సు ఏర్పాటు చేయవలసిందిగా.. నంద లూరు లయన్స్ క్లబ్ మరియు వాకర్స్ క్లబ్ ప్రతినిధులు శ్రీశైలం దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ పోతుగుంట రమేష్ నాయుడు ని శుక్రవారం కలిసి విన్నవించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ రమేష్ నాయుడు ని కలిసి వినతిపత్రం అందిస్తూ... గతంలో రాజంపేట నుండి శ్రీశైలం వెళ్ళు భక్తులకు ఆర్టీసీ బస్సు సౌకర్యం రాజంపేట డిపో నుండి ఉండేదని, ప్రస్తుతము ఆ సర్వీస్ రద్దు చేయడం జరిగిందని కావున రాజంపేట పరిసర ప్రజలకొరకుశ్రీశైలం వెళ్ళుటకు రాజంపేట నుండి ఆర్టీసీబస్సును పునరుద్ధరించవలసిందిగా కోరగా... ఈ విషయంపై చైర్మన్ వెంటనే స్పందించి అన్నమయ్య జిల్లా ఆర్టీసీ ఉన్నతాధికారి రాముతో ఫోన్ ద్వారా సంప్రదించి రాజంపేట ప్రజల అవ సరాల దృష్ట్యా శ్రీశైలంనకు బస్సు ఏర్పాటు చేయ వలసిందిగా కోరుతూ వారు బస్సుల కొరత గురి ంచి తెలుపుగా ఇదే విషయంపై రవాణాశాఖ మంత్రి తో కూడా చర్చించి బస్సు ఏర్పాటుకు తన వంతు ప్రయత్నం చేయగలనని తెలియచేయడం జరిగింది. సమస్య తెలిపిన వెంటనే తక్షణమే స్పందించిన చైర్మన్ శ్రీ రమేష్ నాయుడు కి క్లబ్ సభ్యులు ధన్యవాదములు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్ మన్నెం రామ మోహన్, లయన్ కుర్రా మణి యాదవ్, వాకర్ ఉప్పుశెట్టి సుధీర్, మోడపోతుల రాము, సీనియర్ లయన్ అబ్దుల్లా, లయన్ దండే ప్రకాష్, హిమగిరి యాదవ్, గంధం గంగాధర్, గండికోట కృష్ణ కుమార్, గుండు సురేష్ తదితరులు చైర్మన్ ని కలిసి విజ్ఞప్తి చేయడం జరిగింది.

## మిట్స్ యూనివర్శిటీని సందర్శించిన సిటిఎం ఉన్నత పాఠశాల విద్యార్థులు

భవిష్యత్తు ఎలా నిర్మించుకోవాలనే అంశంపై అవగాహన



**కురబలకోట,మేజర్‌న్యూస్ :** మదనపల్లె సమీపం లోని మిట్స్ (మదనపల్లె ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నా లజీ అండ్ సైన్స్) డీమ్డ్ టు బీ యూనివర్సిటీని మదనపల్లె మండలం,సి.టి.ఎం పంచాయతీలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు శనివారం సందర్శించినట్లు యూనివర్సిటీ ఉపకుల పతి డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. ఈ సందర్శన లో విద్యార్థులు ఇంజినీరింగ్,సైన్స్ మరియు టెక్నా లజీ రంగాల్లో జరుగుతున్న ఆధునిక అభివృద్ధులు, ల్యాబొరేటరీలో జరుగు తున్న పరి శోధనలు వివిధ విభాగాలలో ఉన్న సదుపాయా లను ప్రత్యక్షంగా విద్యా ర్థులు సందర్శించారని, మిట్స్ యూనివర్సిటీలోని అధ్యాపకులు, విద్యా ర్థులకు పరిసరాలను పరి చయం చేస్తూ,ఉన్నత విద్యా అవకాశాల గురించి, ఇంజినీరింగ్ విద్య ఎలా ఉండాలి, భవిష్యత్తులో తమ కెరీర్‌ను ఎలా నిర్మించుకోవాలో అవగాహన కల్పించారు. ఈ సందర్శనలో భాగంగా మిట్స్ అధ్యాపకులుపాఠశాలవిద్యార్థుల్లో విజ్ఞాన నైపు ణ్యాన్నిపెం పొందించడం సైన్స్ మరియు టెక్నాలజీ పట్ల ఆసక్తిని పెంచేలా యూనివర్సిటీ విద్యార్థులు తయారుచేసినప్రాజెక్టులను పాఠశాల విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో యూనివర్సిటీ అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జి బాధ్యతలను జి.శంకర్‌కి అప్పగించండి

▪ పార్టీ పూర్వ వైభవానికి బాటలు వేయండి ▪ అధిష్టానానికి నియోజకవర్గం తెలుగు తమ్ముళ్ల విజ్ఞప్తి



**మదనపల్లె రూరల్,మేజర్ న్యూస్ :** తంబళ్లపల్లి టిడిపి ఇన్చార్జి బాధ్యతలు మాజీ జి. శంకర్ యాదవ్ అప్పగించి,పార్టీ పూర్వవైభవానికి బాటలు వేయాలని పార్టీ అధిష్టానానికి నియోజ కవర్గం తెలుగు తమ్ముళ్లు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం మంగళగిరిలోని తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస రావుని నియోజకవర్గంలోని ఆరు మండలాల అధ్యక్షులు,క్లస్టర్ ఇంచార్జి,యూనిట్ ఇంచార్జి,గ్రామ కమిటీ అధ్యక్షులు,సీనియర్ నాయ కులు మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2014 నుండి 2019 వరకు ఎమ్మెల్యేగా జి. శంకర్ యాదవ్ నియోజకవర్గాన్ని ఎంతగానో అభివృద్ధి చేశార న్నారు. అదేవిధంగా కార్యకర్తలకు, నాయకులకు ఎంతో సహకరించారన్నారు. 2019 నుండి 2024 వరకు వైసిపి అధికారంలో ఉన్నప్పుడువారి అరాచకాలు,దౌర్జన్యాలను ధైర్యంగా ఎదుర్కొన్నార న్నారు. పెద్దిరెడ్డి కుటుం బానికి అభివృద్ధి నిలబడి తెలుగుదేశం పార్టీని నిలబెట్టి కార్యకర్తలు, నాయకులను కాపాడుకున్నా రన్నారు. అంతేకా కుండా ఉమ్మడి చిత్తూరు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసిపి ప్రభంజనాన్ని తట్టుకొని 14 సర్పంచ్ స్థానాలను తంబళ్లపల్లె నియోజ కవర్గంలో టిడిపి అభ్యర్థులను గెలిపించు కుని చరిత్ర సృష్టించారని గుర్తుచేశారు. అంతేకాకుండా ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులు స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడానికి ఒక్కొక్కరికి రూ.లక్ష చొప్పున తన సొంత నిధులను అందజేశారన్నారు. కార్య కర్తలు రోడ్డుప్రమాదాలబారిన పడిన,అనా రోగ్యానికి గురైన వారికి ఆర్థిక సాయం అందజేసి అండగా నిలిచారని కొనియాడారు. 2024 ఎన్నికలకు ముందు యువనేత నారా లోకేష్ బాబు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించిన యువగళం పాదయాత్రను నియోజకవర్గంలో 8 రోజులపాటు దిగ్విజయంగా నిర్వహించి శభాష్ అనిపించుకున్నారు. అనంతరం టిడిపి టికెట్ అనూహ్య రీతిలో జయచంద్రా రెడ్డికి వచ్చినప్పటికీ పార్టీ గెలుపు కోసం పనిచేయాలని టిడిపి శ్రేణులకు దిశానిర్దేశం చేయడం ఆయన నిబద్ధతకు నిదర్శనమన్నారు. ఈ విషయాలన్నింటినీ పరిగణలోకి తీసుకొని తంబళ్లపల్లి నియోజకవర్గ ఇన్చార్జి బాధ్యతలను తిరిగి శంకరన్నకి అప్పగిస్తే తెలుగుదేశంపూర్వవైభవంసంతరించు కుంటుందని వారు ధీమా వ్యక్తం చేశారు. దీనిపై పార్టీ అధ్యక్షుడు స్పందించి నాయకుల అభిప్రాయాలను అధిష్టానం దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారన్నారు.

## జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర జన్మదిన వేడుకలు



**రైల్వేకోడూరు మేజర్‌న్యూస్ :** రైల్వేకోడూరు ఇంద్ర బస్ షెల్టర్ దగ్గర జనసేనపార్టీరాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మార్కెట్ చైర్మన్ పగడాల వరలక్ష్మి, పగడాల చంద్రశేఖర్ . జోగినేనీ మనీ . పగడాల వెంకటేష్ , కారుముంచి సంయుక్త . ఆలం రమేష్ , ఏనుగులు జగన్మోహన్ రాయులు , గుబ్బారు హరి , కనకరాజు , పాడాల శివ , వేదం బీదం నవీన్ కుమార్ కొండేటి రమణ , సాదు కిషోర్ , పసుపులేటి వెంకటరమణ , చెన్న కిట్టయ్య , కటికం నాగేంద్ర , రాగిపాటి విజయ్ ,మరియు జనసేన పార్టీ నాయకులు వీర మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.



## ఘనంగా పెద్దిరెడ్డి జన్మదిన వేడుకలు



**ఓబులవారిపల్లి,మేజర్‌న్యూస్ :** మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి (పెద్దాయన) జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని సర్పంచ్ జైపాల్ రెడ్డి, రాయలసీమ జోనల్ బూత్ కమిటీ అధ్యక్షుడు తల్లెం భరత్ కుమార్ రెడ్డి, మైనార్టీ నాయకులు సుంకేసుల రఫీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఒకరికొకరు కేక్ తినిపించుకుని వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బూత్ కమిటీ కన్వీనర్ తిప్పన నాగభూషణం వైఎస్ఆర్ పార్టీ నాయకులు నూక సుదర్శన్ రెడ్డి మండల కేంద్రంలోని యూత్ గోపి తేజ తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన సేవలు అందించి వినియోగ దారుల మన్ననలను పొందాలి

ఆంధ్ర స్పైస్ వారి రాయలసీమ రుచుల హెూటల్ ప్రారంభంలో శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్‌న్యూస్:** నాణ్యమైన సేవలు అందించి వినియోగదారుల మన్ననలను పొందాలని వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిశ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాయచోటి పట్టణం మదనపల్లె రహదారి మార్గంలో నూతనంగా ఏర్పాటుచేసిన ఆంధ్ర స్పైస్ వారి రాయల సీమ రుచుల హెూటల్ ప్రారంభంలో ముఖ్య అతిధిగా శ్రీకాంత్ రెడ్డి పాల్గొన్నారు. రుచి,శుభ్రతలు పాటించి వినియోగదారుల మన్ననలను పొందాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిఎంఎస్ చైర్మన్ ఆవుల విష్ణువర్ధన్ రెడ్డి,వైఎస్ఆర్ సీపీ మైనారిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొలిమి హారూన్ బాష, జిల్లా ప్రధాన కార్యదర్శి బేపారి మహమ్మద్ ఖాన్, నాయకులు షబ్బీర్,తిరుపాల్ నాయుడు, జబీఉల్లా, బేపారి అసద్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నదాతలకు అండగా నీటి సంఘం సభ్యులు

– సొంత నిధులతో కాలువ పూడికతీత పనులు





**బి.కొత్తకోట,మేజర్ న్యూస్:** అన్నదాతలకుఅండగానీటి సంఘం సభ్యులు నిలిచారు. నగర పంచాయతీ పరిధిలోని కానుగల కుంట చెరువు వచ్చే సప్లై ఛానెల్ అయిన జెర్రీపోతు కాలువలోని పూడిక,ముళ్ల పొద లను జేసీబీ సహాయంతో నీటి సంఘం సభ్యుల సొంత నిధు లతో తొలగించారు అధ్య క్షులు ఎ.రామ చంద్ర, ఉపాధ్యక్షులు మద్దేపల్లి శంకర,సభ్యులు బి.రమణప్ప కె.వెంకటరమణ,విజయ్ నాయుడు,చంద్రబాబు నాయుడు,తలారి రామకృష్ణ తొలగించి,కానుగుల కుంట చెరువుకి నీరు పోయేటట్లు చేశారు.బి.కొత్తకోట ప్రజలకు భూగర్భజలాలు పెరిగే అవకాశం ఉందని వారు తెలిపారు.చెరువు నిండితే ఆ చెరువు కింద సాగు కొరుకు,పాడి రైతులకు ఉపయోగం ఉంటుందని వారు తమ సొంత నిధులతో పూడిక,చెట్లను తొలగించారు. చెరువుకు నీరు చేరేందుకు నీటి సంఘం సభ్యుల కృషిని రైతులు ప్రశంసించారు.

## రోడ్డు ప్రమాదంలో వృద్ధుడికి తీవ్ర గాయాలు



**సంబేపల్లి మేజర్‌న్యూస్ :** కర్నూలుచిత్తూరు జాతీయ రహదారిలోని దేవపట్ల బస్ స్టాప్ వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో తిక్కం కృష్ణారెడ్డి అనే వృద్ధుడికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు దేవపట్ల గ్రామం కట్టుగుత్త పల్లికి చెందిన తిక్కంకృష్ణారెడ్డి తన సొంత పని నిమిత్తం దేవ పట్ల కు వచ్చి పని ముగించుకుని తనటీవీఎస్ ఎక్సెల్‌లో ఇంటికి వెళ్లేందుకు రోడ్డు దాటుతుండగా కలకడ వైపు నుండి వస్తున్న స్కూటర్ ఢీకొనడంతో తీవ్ర గాయాలయ్యాయి. తలకు తీవ్ర గాయం కావడంతో గాయపడ్డ కృష్ణారెడ్డిని తిరుపతి ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రవికుమార్ తెలిపారు.

## ఫ్యామిలీ రెస్టారెంట్ ను ప్రారంభించిన ప్రసాద్ బాబు

**రాయచోటి ప్రతినిధి,మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా రాయచోటి పట్టణం మదనపల్లిరోడ్డులోఆంధ్రస్పైస్‌వారిరాయలసీమ రుచులు ఫ్యామిలీ రెస్టారెంట్ ను శనివారం నాడు రాష్ట్ర టీడీపీ కార్యనిర్వాహక కార్యదర్శి, టీటీడీ పాలక మండలి మాజీ సభ్యులు రాయచోటి నియోజకవర్గం తెలుగు దేశం పార్టీ సీనియర్‌నాయకులుశ్రీసుగవాసి ప్రసాద్ బాబు ప్రారంభిం చారు. రెస్టారెంట్ నందు పూజా కార్యక్రమం నిర్వహించారు. తదుపరి ప్రసాద్ బాబుని యాజమాన్యం దుస్సాలవతో సన్మానించారు. ఈసందర్భంగా ప్రసాద్ బాబు మాట్లాడుతూ రాయచోటి పట్టణంలో రాయలసీమ రుచులు ఏర్పాటు చేయడం అభినందనీయమం అన్నారు, వినియోగ దారులకు నాణ్యతతో కూడిన ఆహార పదార్థాలనుసరసమైనధరలకుఅందించివారిమన్నలను పొందాలని తెలియజేశారు. యాజమాన్యం వారికీ ప్రసాద్ బాబు శుభాకాంక్షలు తెలిపారు.



## రేపు కలెక్టరేట్ వద్ద జరిగే నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



– ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ డేనియల్ మాదిగ పిలుపు

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** దళిత వర్గానికి చెందిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి భూషణ్ రామకృష్ణ గవాయిపై ఇటీవల జరిగిన దాడిని నిరసిస్తూ ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు దేశవ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలోని జిల్లా కేంద్రాల జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు ఈనెల 13వ తేదీ రేపు అనగా (సోమవారం) నిర్వహిస్తున్నట్లు అన్నమయ్య జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ కోట డానియల్ మాదిగ తెలిపారు.తంబళ్లపల్లె నియోజకవర్గం బి.కొత్తకోట మండల కేంద్రంలోని కొండా ఎస్టేట్ ఆవరణంలో శనివారం ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా సమీక్షా సమావేశం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు భవాని వెంకటేష్ మాదిగ అధ్యక్షతన నిర్వహించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా అన్నమయ్య జిల్లా ఇన్చార్జి కోట డేనియల్ మాదిగ పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో డానియల్ మాదిగ మాట్లాడుతూ అనాధ నుండి దళితవర్గానికి చెందిన వారికి సమాజంలో అవమానాలు ఎదురవుతున్నట్లు తెలిపారు.రాజ్యాంగ బద్ధంగా పదవులలో క్లాస్ ఫోర్ ఉద్యోగం పొంది,దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా విధులు నిర్వహిస్తున్న భూషణ్ రామకృష్ణ గవాయి కూడా ఈ అవమానాలు తప్పలేదు.అయితే అధికారం కోసం పేద వర్గాలకు పదవులు ఇవ్వడం పరిపాటిగా మారింది.అధికారం దళితుడికి వచ్చిన తర్వాత ఉన్నత వర్గాలు ఈర్షపడడం మామూలుగా మారింది.ఇలా సమాజంలో నిత్యం దళితులు అవమానాలకు దాడులకు గురవుతూనే ఉన్నారు.గవాయిపై జరిగిన దాడిని నిరసిస్తూ దేశవ్యాప్తంగా మందకృష్ణ మాదిగ పిలుపు మేరకు ఈనెల 13వ తేదీ రాయచోటి జిల్లా కేంద్రంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఎంఆర్పిఎస్,ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ నిరసన కార్యక్రమానికి జిల్లాలోని అన్ని నియోజకవర్గ మండలాలు,గ్రామాల నుండి అధిక సంఖ్యలో తరలివచ్చి నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలియజేశారు.ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి మండల కమిటీ ఎంపిక : ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి జిల్లా సమీక్ష సమావేశంలో బీ కొత్తకోట మండలం ఎమ్మార్పీఎస్,ఎంఎస్పి కమిటీల ఎంపిక జరిగింది.ఎమ్మార్పీఎస్ టౌన్ అధ్యక్షుడిగా మురళి మాదిగ,మండల అధ్యక్షులుగా పలక హరి మాదిగ,గౌరవ అధ్యక్షులుగా కొమ్ము రాముడు, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా దంపెట్ల వేణు మాదిగ,అధికార ప్రతినిధిగా జి.శంకర్, ఉపాధ్యక్షులుగా టీ.నర్సింహులు ప్రధాన కార్యదర్శిగా ఎం. మనోహర్ ప్రచార కార్యదర్శిగా డి.నరసింహులు ,కోశాధికారిగా సూర్యనారాయణ కార్యదర్శిగా గట్టు అమరాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా ఎమ్మెస్పి మండల అధ్యక్షుడిగా పలక రఘు మాదిగ,గౌరవఅధ్యక్షులుగా బాలు,గౌరవ సలహాదారుడిగా గంగులప్ప, ప్రెసిడెంట్గా గట్టు రమణ మాదిగ, అధికార ప్రతినిధి శంకర,ఉపాధ్యక్షులుగా గణపతి,ప్రధాన కార్యదర్శి మారప్ప,ప్రచార కార్యదర్శిగా గంగన్నలను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు.ఈ సందర్భంగా ఎంఆర్పిఎస్ ఎంఎస్పి నూతన కమిటీ సభ్యులు మాట్లాడుతూ మండలంలో మండలములో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి పటిష్టతకు కృషిచేస్తామని తెలిపారు.ఈ సమావేశంలోఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చౌడప్ప,తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్చార్జి తిరుపాల్ మాదిగ,పీలేరు నియోజకవర్గ ఇన్చార్జి గండికోట వెంకటేష్, నాయకులు రామప్ప,సదుం వెంకటప్ప,బోనాసి కృష్ణప్ప,మల్లెల రవి, రమణ,గంగాద్రి, కుమార్, చరణ్ కుమార్,జానీ, రవీంద్ర, అన్నవరం,రాము, నరేష్,పవన్, గంగాద్రి,రెడ్డి కుమార్,చరణ్ కుమార్,జానీ,రవీంద్ర, అన్నవరం,రాము, నరేష్,ప్రేమ్ కుమార్,లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## రాజకీయ రారాజు...మనసున్న మారాజు పెద్దిరెడ్డి

– వైసిపి యువ నాయకుడు చిప్పిలి మల్లికార్జున రెడ్డి ప్రశంసలు



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** వైఎస్సార్సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్,మాజీ మంత్రి,పుంగనూరు శాసన సభ్యులు,పెద్దాయన పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి రాజకీయ రారాజు,మనసున్న మారాజు అని వైసిపి యువ నాయకులు,మాజీ సైనికులు చిపిల్లి మల్లికార్జున రెడ్డి ప్రశంసించారు.శనివారం మాజీ మంత్రి పెద్దిరెడ్డి జన్మదినాన్ని పురస్కరిం చుకొని మదనపల్లి వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహ్మద్ మరియు పార్టీ శ్రేణులు తరపున ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలలో ఓటమి ఎరుగని నేతగా పెద్దిరెడ్డి పేరు గడించార న్నారు. నాడు స్వర్గీయ మాజీ సీఎం వైయస్ రాజశేఖర్ రెడ్డి,నేడు మాజీ ముఖ్యమంత్రి, వైఎస్ఆర్సిపి అధినేత వై.యస్ జగన్మోహన్ రెడ్డితో తన అనుబంధాన్ని కొనసాగిస్తున్నార న్నారు. నిరంతరం ప్రజల శ్రేయస్సు కోసం పరి తపిస్తూ,రాయలసీమ జిల్లాల్లో వైఎస్సార్సీపీకి ప్రధాన బలంగా ఆయన ఉన్నారన్నారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో తిరుగులేని రాజకీయ నాయకుడిగా ముద్ర వేశారన్నారు. అధికారంలోఉన్న,లేకున్నాప్రజలకు మంచి చేయడమేపెద్దాయననైజమన్నారు.నిత్యంప్రజల శ్రేయస్సు,వైసీపీ నాయకులు,కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తున్న పెద్దాయన పెద్దిరెడ్డి ఆ కలియుగ దైవంవేంకటేశ్వరస్వామిఆశీస్సులతో ఇలాంటి జన్మ దినవేడుకలుమరెన్నోజరుపుకోవాలని, భవిష్యత్తులో ఉన్నతపదవులు అలంకరించాలని ఆకాంక్షించారు.

## కల్తీ మద్యాన్ని డ్రగ్స్‌ను నిరోధించి భూకబ్జాలను రూపుమాపండి

**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు రైల్వే కోడూరు నియోజవర్గ సమితి సమావేశం షేక్ హాజ్మాబి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య ఆహ్వానితులుగా జిల్లా బి కే యం యు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పండు గోల మణి, బి కే యం యు నియోజవర్గ కార్యదర్శి కామ్రేడ్ ఎం జయరామయ్య హాజరైన సందర్భంగా కామ్రేడ్ పండుగోల మణి మాట్లాడుతూ, మన రాష్ట్రంలో ఎన్డీఏ కోటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 17 నెలలు కాలంలో కల్తీ మద్యం, డ్రగ్స్ దిన దినానికి పెరిగిపోయి 15 సంవత్సరాల నిండిన అబ్బాయిల నుండి 65, 70 సంవత్సరాలు వయసుగల వృద్ధుల వరకు అనేకమంది కూలి నాలి పనులు చేసుకొని చాలీసాలని కూలీలతో పిల్లలను భార్యను కుటుంబాన్ని పోషించుకోలేక దుర్భర జీవితం గడుపుతున్న నిరుపేదలు ఈ కల్తీ మద్యానికి, డ్రగ్స్‌కు బానిసై వేలాదిమంది యువత వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.కల్తీ మద్యం త్రాగడం వల్ల వందలాదిమంది నిరుపేదలు దళితులు, గిరిజనులు చనిపోయారని చనిపోయిన వారికి కారణం ఎన్డీఏ కూటమి ప్రభుత్వమేనని ఆయన అన్నారు.చనిపోయిన కుటుంబాల వారికి ఎన్డీఏ కూటమి



ప్రభుత్వం 25 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషన్ ఇచ్చి ఆదుకోవాలని లేదంటే ఈమధ్య బెల్ట్ షాపులపై కార్యకర్తలు నిఘా పెట్టి ఆందోళన కార్యక్రమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉండాలని ఆయన అన్నారు. మన రాష్ట్రంలో కల్తీ మద్యం డ్రగ్స్ లేకుండా తరిమికొట్టేంతవరకు ఉద్యమాలు ఉధృతం చేయాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. రైల్వే కోడూరు నియోజవర్గంలో గత వైయస్సార్ సిపి ప్రభుత్వం మాజీ కొరముట్ల శ్రీనివాసులు గత 25 సంవత్సరాలు పరిపాలనలో ఉన్నప్పటికీ రైల్వే కోడూరు నియోజకవర్గం ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని, ఇప్పుడు వచ్చిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం జనసేన పార్టీకి చెందిన ఎమ్మెల్యే ప్రభుత్వ విప్‌అరవ శ్రీధర్ వచ్చి 17 నెలలు కావస్తున్న ఇప్పటికీ నియోజవర్గలో దళిత, గిరిజనుల గ్రామ ల సమస్యలు ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెత లాగా ఉన్నాయని ఆయన అన్నారు.వీరిద్దరూ ఎమ్మెల్యేలుగా ఉన్న లేకున్నా ఈ నియోజకవర్గ పరిస్థితి ధీనస్థితికి దిగి జార్చారని ఆయన ఎమ్మెల్యేలపై ధ్వజమెత్తారు. రైల్వే కోడూరు నియోజకవర్గంలో గత 50 సంవత్సరాల నుండి పెండింగ్లో ఉన్న వాగేటి కోన, గొట్టుమాను కోన , సాకిరేవు కోన, బండదేవకోన ప్రాజెక్టులను నిర్దిష్టంగా పనులు చేపట్టి పూర్తి చేయడంలోను, కోడూరు హైవే బైపాస్ రోడ్డు పనుల నిర్లక్ష్యంలోనూ, రైల్వే అండర్ బ్రిడ్జిలు పూర్తి చేయడంలోనూ, చిట్వేల్ రోడ్డు డబుల్ రోడ్డు, కోడూరు టూ వెంకటగిరి పెండింగ్లో ఉన్న రోడ్డు పూర్తి చేయడంలోను, గుండాలేరు, ముష్టేరు, రివిట్‌మెంట్ పూర్తి చేయడంలోనూ, నియోజ వర్గంలో పెరుగుతున్న భూ కబ్జాదారుల పై కేసులు పెట్టి భూ కబ్జాలను అరికట్టడంలోనూ, నియోజ వర్గంలో జరుగుతున్న దళితులపై దాడులను అరికట్టడంలోనూ పూర్తిగా ఇద్దరు ఎమ్మెల్యేలు విఫలమయ్యారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే రైల్వే కోడూరు నియోజకవర్గం ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టి పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ రైల్వేకోడూరునియోజకవర్గకార్యవర్గ సభ్యులు కామ్రేడ్ దార్ల రాజశేఖర్ , బి కే యం యు నియోజకవర్గ ఉపాధ్యక్షులు మల్లికా వెంకటరమణ, శ్రీనివాసులు, వెంకటేశు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో 7వ అంతర్జాతీయ సదస్సు బ్రోచర్ విడుదల

**రాజంపేట,మేజర్‌న్యూస్ :** అన్నమాచార్య విశ్వవిద్యాలయంలో, ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ విభాగం ఆధ్వర్యంలో "7వ అంతర్జాతీయ సదస్సు డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్ అండ్ అప్లికేషన్స్ ( ఐసిడిఎస్ ఎంఎల్ఏ-2025)" పేరుతో ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సు డిసెంబర్ 23 24, 2025 తేదీలలో నిర్వహించబడనుంది. ఈ సదస్సు ప్రసిద్ధ స్ప్రింగర్ ప్రచురణ మాధ్యమం సహకారంతో నిర్వహించబడుతుంది. ఈ సందర్భంగా సదస్సు బ్రోచర్ను అన్నమాచార్య విశ్వవిద్యాలయం ఛాన్సలర్ డా. సి. గంగి రెడ్డి , వైస్ ఛాన్సలర్ డా. ఇ. సాయి బాబా రెడ్డి , వైస్ చైర్మన్ . సి.యల్లా రెడ్డి , ప్రిన్సిపాల్ డా. ఎస్ఎంవి నారాయణ , డిప్యూటీ డైరెక్టర్ అడ్మిషన్స్ డా. బి. జయరామి రెడ్డి , ప్రోగ్రామ్ చైర్ డా. జె. చిన్న బాబు , కన్వీనర్ డా. సిహెచ్. నాగరాజు , పబ్లికేషన్ చైర్స్ డా. ఎస్. ఫహీముద్దీన్ , డా. సి. వెంకటేష్ , ఆర్గనైజింగ్ సెక్రటరీ డా. షేక్ కరీ ముల్లా ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఛాన్సలర్ డా. సి. గంగి రెడ్డి మాట్లాడుతూ, "అన్నమాచార్య విశ్వవిద్యాలయం విద్యార్థులు, అధ్యాపకులు పరిశోధకులు ప్రపంచస్థాయి జ్ఞానం, సాంకేతిక నైపుణ్యాలు, మరియు ఆవిష్కరణాత్మక ఆలోచనలను అభివృద్ధి చేసుకోవడానికి ఎల్లప్పుడూ



ప్రోత్సాహం అందిస్తోంది. నేటి యుగం పూర్తిగా డేటా ఆధారంగా ముందుకు సాగుతోంది. అలాంటి సందర్భంలో డేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్ వంటి రంగాలు మన భవిష్యత్తును తీర్చిదిద్దే కీలక సాంకేతిక విభాగాలు. ఈ సదస్సు ద్వారా విద్యార్థులు మరియు పరిశోధకులు ప్రపంచవ్యాప్తంగా ఉన్న నిపుణులతో ఆలోచనల మార్పిడి జరిపి, కొత్త ఆవిష్కరణలకు దారితీయగలరు. అన్నమాచార్య విశ్వవిద్యాలయం పరిశోధన, ఆవిష్కరణ, మరియు అంతర్జాతీయ సహకారాల దిశగా ముందడుగు వేస్తూ, విద్యార్థుల్లో సాంకేతిక నాయకత్వ నైపుణ్యాలను పెంపొందించడంలో విశిష్టమైన పాత్ర పోషిస్తోంది. ఇలాంటి సదస్సులు భవిష్యత్ ఇంజినీర్లకు కొత్త దిశ చూపుతాయి," అని ఆయన అన్నారు. తదుపరి వైస్ ఛాన్సలర్ డా. ఇ. సాయి బాబా రెడ్డి మాట్లాడుతూ "డేటా సైన్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లెర్నింగ్ రంగాలు నేటి సాంకేతిక ప్రపంచానికి నడిపించే శక్తులుగా మారాయి. ఇలాంటి అంతర్జాతీయ సదస్సులు విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథాన్ని పెంపొందించి, సృజనాత్మక ఆవిష్కరణలకు ప్రేరణనిస్తాయి. ఈ సదస్సు ద్వారా పరిశోధకులు తమ ఆలోచనలను ప్రపంచానికి పరిచయం చేసి, కొత్త సాంకేతికతల రూపకల్పనలో భాగస్వామ్యం అవ్వగలరు. అన్నమాచార్య విశ్వవిద్యాలయం పరిశోధన మరియు ఆవిష్కరణల కేంద్రంగా మరింత బలోపేతం అవుతుందని నాకు నమ్మకం ఉంది," అని అన్నారు. ఈసదస్సులోడేటా సైన్స్, మెషిన్ లెర్నింగ్, ఆర్టిఫిషియల్ఇంటెలిజెన్స్,సైబర్‌సెక్యూరిటీ, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, బిగ్ డేటా అనలిటిక్స్ వంటి ఆధునిక సాంకేతిక రంగాలపై ప్రపంచ వ్యాప్తంగాఉన్నశాస్త్రవేత్తలు, పరిశోధకులు విద్యార్థులు తమ పరిశోధనా పత్రాలను సమర్పించనున్నారు. ఈ సదస్సు యొక్క ప్రధాన లక్ష్యం పరిశోధకులు, పరిశ్రమ నిపుణులు విద్యార్థులు ఒకే వేదికపైకి వచ్చి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాలపై చర్చలుజరపడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, భవిష్యత్ సాంకేతిక అభివృద్ధికి దోహదం చేయడం. "ఈ కార్యక్రమం అన్నమాచార్య విశ్వవిద్యాలయం పరిశోధనరంగంలోమరో మైలురాయిగా నిలుస్తుంది. విశ్వ విద్యాలయం భవిష్యత్లో అంతర్జాతీయ స్థాయిలో సాంకేతిక విద్యా పరిశోధనల్లో మరింత ముందంజలో నిలుస్తుందని" అన్నారు.

# బాధితులకు అండగా కూటమి ప్రభుత్వం

### సీఎం సహాయనిధి చెక్కు అందించిన కూటమి నాయకులు



**సిద్ధవటం మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు ఎంతో ఊరట కలిగిస్తుందని రాజంపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు ఆధ్వర్యంలో మాచుపల్లి టిడిపి నాయకులు మాట్లాడుతూ మండలంలోని మాచుపల్లి గ్రామంలో నివాసం ఉన్న మల్లు నాగరాజు రెడ్డి గత కొన్ని రోజులుగా అనారోగ్యాలతో బాధపడుతూ పలు ప్రైవేటు వైద్యశాలలో వైద్య చికిత్సలు చేయించుకున్నారని సీఎం సహాయనిది నుండి వైద్య ఖర్చుల నిమిత్తం చెక్కును వారి కుటుంబ సభ్యులకు శనివారం ఉదయం అందజేశారు రాష్ట్రంలో బాధిత కుటుంబాలకు అండగా కూటమి ప్రభుత్వం ఉంటుందని ప్రతి ఒక్కరికి ఆపద సమయంలో ఆదుకునేలా సీఎం సహాయ నిధి ఉపయోగపడుతుందని , నిరుపేద కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ ఎంతో ఊరట లభిస్తుందని వారు తెలియజేశారు ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మల్లు సంజీవరెడ్డి, మాజీ మండల ప్రెసిడెంట్ నరసింహారెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ బాలిరెడ్డి, సర్పంచ్ ప్రతినిధి మల్లు విజయ భాస్కర్ రెడ్డి, టిడిపి నేతలు పిచ్చిరెడ్డి, కృష్ణారెడ్డి, శేఖర్ రెడ్డి, శ్రీనివాసులు రెడ్డి, జగన్మోహన్ రెడ్డి, రమణారెడ్డి, తదితరులు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

# ఆటోడ్రైవర్లకు గుర్తింపు కార్డులు పంపిణీ చేసిన ఎస్.ఐ

### - హాజరైన ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

**కలకడ,మేజర్‌న్యూస్ :** కలకడ బస్టాండ్ దగ్గర ఉన్న బిస్మిల్లా ఆటో స్టాండ్ ఏఐటీయూసీ అనుబంధం ఆటో డ్రైవర్లకు ఏఐటీయూసీ గుర్తింపు కార్డులు కలకడ ఎస్.ఐ మరియు ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివచేత శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్.ఐ రామాంజనేయులు మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు అందరూ యూనిఫాం,ఆటో రికార్డులు కరెక్టుగా పెట్టుకోవాలని,ఎవరైనా అనుమానితులు తిరుగుతుంటే అక్రమ రవాణా జరిగితే పోలీసులకు ఆటో డ్రైవర్స్ సమాచారం అందించాలని కోరారు. ఓవర్ లోడ్,ఓవర్ స్పీడ్ నడపరాదని,ప్రతి ఆటో డ్రైవర్ లైసెన్స్ తీసుకోవాలని కోరారు. ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ మాట్లాడుతూ ఆటో డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం వాహన మిత్ర పథకం ద్వారా రూ.15 వేలు ఆర్థిక సహాయం అందించినందుకు అభినందనలు తెలిపారు. ఆటో నడిపే ప్రతిడ్రైవరుకువాహనమిత్రపథకం అమలు చేయాలని కోరారు. జీవో నెంబర్ 21 రద్దు చేయాలని కోరారు. ఆటో డ్రైవర్లకు ఈయస్ఐతో కూడిన సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలోఏఐటీయూసీజిల్లా ఉపాధ్య క్షు డు నరసింహులు,సీపీఐపీలేరునియోజకవర్గ కార్య దర్శి టి.ఎల్‌వెంకటేష్,ఆటోవర్కర్స్‌యూని యన్ నా యకులుజలాలుద్దీన్,మున్నా,ఆటోవర్కర్స్ పాల్గొన్నారు



# రైల్వే కోడూరులో ప్రైవేటుకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమం



**రైల్వే కోడూరు రూరల్ మేజర్ న్యూస్ :** వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో మెడికల్ కాలేజీ ల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమంపేరిట కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో భాగంగా శనివారం పట్టణంలోని వెంకటేశ్వర పురం ఎస్టీ కాలనీ నందు రాములవారి గుడి వద్ద రచ్చబండ కార్యక్రమం నిర్వహించి అనంతరం గ్రామంలో పర్యటించి పలువురి సమస్యలు విని వారికి ఆర్థిక సాయాన్ని అందజేసిన వైయస్సార్సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు కొరముట్ల శ్రీనివాసులు అంద జేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీపీ సింగనమల భవాని, వైస్ ఎంపీపీ రామిరెడ్డి ధ్వజారెడ్డి, జడ్పిటిసి పాలెంకోట రత్నమ్మ, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సుబ్బరామరాజు, సర్పంచులుదార్లచంద్రశేఖర్,హరికృష్ణ రెడ్డి,సుబ్ర హ్మణ్యం రాజు,ఆర్వి రమణ, ఎక్స్ జెడ్పిటిసి రాజేశ్వరమ్మ, పట్టణ అధ్యక్షుడు సిహెచ్ రమేష్, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి మందల నాగేంద్ర, మండల శివయ్య, యాదవ సంగమ్ అధ్యక్షులు కొరెడ్డి సిద్దయ్య, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు గునిశెట్టి రమేష్, ఎంపీటీసీలు రౌఫ్, మహేష్ రెడ్డి, షఫీ,గని,వార్డు మెంబర్ వెంకటరమణ, వినోద్ కన్నా, ఇరగన బోయిన నాగేశ్వరరావు,మహిళా నాయకురాళ్లు నారాయణమ్మ, గౌసియా,ఎక్స్ ఎంపీటీసీ ఆనంద్, క్రిష్ణ రెడ్డి,కోప్పల శంకరయ్య,సుబ్బారాయుడు, డీవీ రమణ,బత్తల సుబ్రహ్మణ్యం,రాజారావ్, లక్కీరెడ్డి రాజారెడ్డి మారె సుకుమార్,మందల పవన్ సాయి దొంతి రెడ్డి రాజారెడ్డి కె రమణారెడ్డి స్థానిక ప్రజలు కార్యకర్తలు తదితరులు భారీగా పాల్గొన్నారు.



# ప్రజాసేవకు పునరంకితమవుతున్న నాయకుడు మాజీ మంత్రి పెద్దిరెడ్డి

### - వైకాపా స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ షమీం అస్లాం




**మదనపల్లె టౌన్,మేజర్‌న్యూస్ :** వైకాపా రీజినల్ కో-ఆర్డినేటర్,మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రా రెడ్డి ప్రజాసేవకు పునరంకితమవుతున్నారని వైకాపా స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్ షమీం అస్లాం పేర్కొన్నారు. శనివారం పట్టణంలోని అవెన్యూ రోడ్డులోని పార్టీ కార్యాలయం వద్ద జరిగిన మాజీ మంత్రి జన్మదిన వేడుకలలో వైకాపా సమన్వయకర్త నిస్సార్ అహ్మదుతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఇందులో భాగంగా కేక్ కట్ చేసి పెద్దాయన పుట్టిన రోజుశుభాకాంక్షలుతెలిపారు. ఈసందర్భంగా షమీం అస్లాం మాట్లాడు తూ నిరంతరంప్రజాసంక్షేమమేలక్ష్యంగాతనరాజకీయ జీవితాన్ని కొనసాగి స్తున్నారన్నారు. గతలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డితో కలిసి పనిచేసి,ప్రస్తుతంవైకాపాఅధినేత,మాజీ ముఖ్య మంత్రితో వై.ఎస్ జగనన్నతోతనఅనుబంధాన్నికొనసాగిస్తున్నారన్నారు. విలువలు,విశ్వస నీయత, నిజాయితీకిపెద్దిరెడ్డి కుటుంబం మారుపేర న్నారు. అటువంటి నాయకుడి సారధ్యంలో పనిచేయడం గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం లో మున్సి పల్ చైర్ పర్సన్ మనూజ రెడ్డి,వైస్ ఛైర్మన్ నూర్ అజాం,వి.యస్ రెడ్డి, రఘు నాథ్ రెడ్డి,శీలంరమేష్,కౌన్సిలర్లు శ్రీనివాసులు,సుధాకర్,రామిశెట్టి శివయ్య, శారదా రెడ్డి,మంజుల,శ్యామలపెద్దఎత్తున వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు

# నీటికోసం ఖాళీ బిందెలతో మహిళలు నిరసన

**బి.కొత్తకోట,మేజర్‌న్యూస్:** నగర పంచాయతీ పరిధిలోని బెంగళూరు రోడ్డు,బాబా టాకీస్ వీధికి గత 45 రోజుల నుండి నీళ్ళు రాకపోవడంతో శుక్రవారం మహిళలు ఖాళీ బిందెలతో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ 45 రోజుల నుంచి నీళ్లు రాలేదని ఆందోళన చేపట్టారు. దీంతో పట్టణంలో ట్రాఫిక్ స్తంభించింది. విషయం తెలుసుకున్న సీఐ గోపాల్ రెడ్డి సంఘటనా స్థలం వద్దకు వచ్చి మహిళలతో మాట్లాడి ఈ విషయమై నగర పంచాయతీ అధికారులతో మాట్లాడారు. రెండు మోటర్లు చెడిపోవడంతోనీటి సమస్య తలెత్తిందని తక్షణమే పరిష్కరిస్తామని తెలిపారు. పేరుకే బి.కొత్తకోట నగర పంచాయతీ అని,మోటర్లు రిపేర్ చేయించడానికి కూడానిధులు లేకపోవడంతో ఆలస్యమయినట్లు తెలిసింది. ఇంటి పనులు ఆరు నెలలకుఒకసారిచెల్లించాలనిడిమాండ్‌నోటీసులుఇస్తారు గాని,నగర పంచాయతీకిఅభివృద్ధికిమాత్రంనిధులులేవాఅని పలువురు ప్రజలు తెలుపుతున్నారు.

# పింఛా ప్రాజెక్టు నుంచి నీటి విడుదల

**సుండుపల్లె మేజర్ న్యూస్ :** టి సుండుపల్లె మండలంలోని ఆదినారాయణ రెడ్డి పింఛా ప్రాజెక్టు నుండి నీటిని దిగువకు విడుదల చేసినట్లు సహాయక నీటిపారుదల శాఖ అధికారి నాగేంద్ర నాయక్ తెలిపారు . దిగువ ప్రాంత ప్రజలు నదీ పరివాహక ప్రాంత ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని ఎగువన కురిసిన వర్షాల వలన పింఛా ప్రాజెక్టు పూర్తిగా నిండడం వలన నీటిని కిందుకు విడుదల చేశామని ఆయన తెలిపారు.



# మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా ప్రజా ఉద్యమం



- కోటి సంతకాలతో కూటమి కుట్రలను తిప్పికొడతాం
- కల్తీ లిక్కర్ కేసును సీబీఐచే విచారణ చేయించి, నిగ్గు తేల్చాలి
- వైఎస్ఆర్సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి

**రాయచోటి ప్రతినిధి, మేజర్ న్యూస్ :** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేఖంగా ప్రజా ఉద్యమాన్ని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపడుతోందని ఆ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి అన్నారు.శనివారం రాయఛోటిలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ మెడికల్ కలశాలల ప్రయివేటీకరణపైన ప్రజల ఆవేదనను, ఆక్రందనను , రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వానికి వస్తున్న వ్యతిరేకతను సంతకాల రూపంలో చేర్చి వైఎస్ జగన్ ద్వారా గవర్నర్ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు చెప్పారు. ప్రతి గ్రామం, వార్డు నందు పర్యటించి ప్రజలతో సంతకాలు సేకరించి, తమ పార్టీ కమిటీల నియామకాలను పూర్తి చేసుకుని, ప్రభుత్వంపైన పోరాటాలకు సిద్ధమయ్యా మన్నారు. రైతులు, మహిళలు, విద్యార్థులుకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసాగిస్తుండడంపైన, మెడికల్ కళాశాలల ప్రయివే టీకరణపైన, కల్తీ మద్యంపై పైన పోరాటాలు చేస్తున్నామన్నారు. నర్సీపట్నం జగన్మోహన్ రెడ్డి పర్యటనకు అనేక ఆటంకాలు సృష్టించినా 70 కిలోమీటర్ల వరకు లక్షల మంది ప్రజలు స్వాగతం పలికి ఉత్తరాంధ్ర దద్దరిల్లే విధంగా ప్రజల ప్రేమాభిమానాలు చూపారన్నారు. చంద్రబాబు తన బినామీలకు మంచి చేయడం కోసం ప్రభుత్వ మెడికల్ కళాశాలలను పిపిపి విధానంలో తీసుకొస్తు న్నారని, నోటిఫికేషన్ జారీ చేసి, టెండర్ పక్రియ కూడా పూర్తి చేస్తున్నారని మండిపడ్డారు. 17 మెడికల్ కళాశాలలను తీసుకొచ్చిన నాయకుడు ఒక్కడు లేడని, అది కేవలం వైఎస్ జగన్ కు మాత్రమే సాధ్యమైందన్నారు. ఐదు మెడికల్ కళాశాలను పూర్తి చేసి ప్రజలకు అంకితం చేశారని, మిగిలిన 12 కళాశాలల నిర్మాణాలు వివిధ దశలలో ఉన్నాయన్నారు. ఇక్కడ మెడికల్ విద్యను అభ్యసించలేక, మెడికల్ విద్య కోసం ఫిలిప్పైన్స్, రష్యా, ఉక్రెయిన్ తదితర దేశాలకు వెళ్లి కోట్లాది రూపాయలను ఖర్చు చేసుకుంటున్నారన్నారు. పులివెందుల తదితర మెడికల్ కళాశాలలకు ఎంసిఐ అనుమతులువచ్చినాముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అవివద్దుఅని కేంద్రానికి లేఖ రాసారన్నారు.

**కల్తీ మద్యం కేసును సిబిఐచే విచారణ చేయించాలని డిమాండ్ :** కల్తీ మద్యం వల్ల జగన్ హయాంలో ఏదేదో జరిగిపోయిందని ఆరోపించిన చంద్రబాబునిరూపణ చేయలేక పోయారు. ఎంపీ మిథున్ రెడ్డిని అక్రమంగా 70 రోజులకు పైగా నిర్బంధించారన్నారు. బెయిల్ పేపర్లో స్పష్టంగా మిథున్ రెడ్డికి క్లీన్ చిట్ ఇచ్చినా కూటమి నాయకులకు కనపడ లేదన్నారు. సీనియర్ అధికారులు ధనుంజయ రెడ్డి, కృష్ణమోహన్ రెడ్డిలను నిర్బంధించి ఏ ఆధారాలు చూపించలేకపోయారని వారు కూడా బెయిల్ బయటికి వచ్చారని తెలిపారు. కూటమి నాయకులు ఆఫ్రికా నుంచి స్పిరిట్ ను తీసుకువచ్చి, పేగులు తెగిపోయేటువంటి స్పిరిట్తో నకిలీ మద్యం తయారీని కుటీర పరిశ్రమలుగా రాష్ట్ర వ్యాప్తంగా పలుచోట్ల నెలకొల్పి పేద ప్రజలను దోచుకుంటున్నారని, పేదల ఆరోగ్యాన్ని బలి కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మొలకలచెరువు కల్తీ మద్యం తయారీ పరిశ్రమల్లో రోజుకు 3 వేల కేసులు తయారీ చేస్తూ, లక్ష ఇరవై వేల బాటిల్లు ములకలచెరువు నుంచి మద్యం, బెల్టు షాపులకు తరలించి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుకున్నారన్నారు. పది రూపాయలు ఖర్చుతో తయారీ చేసే నకిలీ లిక్కర్ మీద 100 రూపాయలు దండు కుంటున్నారని, ఈ విదంగా కోటి 20 లక్షల రూపాయలు ఒక్క రోజుకు దండుకుంటూ, నెలకు 40 నుంచి 50 కోట్లను కూటమి నాయకుల జేబుల్లోకి వెళుతో ందన్నారు. నకిలీ మద్యం కేసు పై సిబిఐ విచారణ చేయాలని ఎంపీ మిథున్ రెడ్డి కేంద్రాన్ని కోరారని, సిబిఐ చే విచారణ చేయించి నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. అలాగే నకిలీ మద్యంపై చంద్రబాబు, లోకేష్, ఇతర మంత్రుల ప్రమేయంపై నిగ్గుతేల్చాలని శ్రీకాంత్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతూ, అంగల్లు,హెూటల్స్, రోడ్ల ప్రక్కనే ఎక్కడ చూసినా బెల్ట్ షాపులు ను విచ్చలవిడిగా పెట్టడం ఏంటని ఆయన ప్రశ్నించారు.ప్రజలు,పేదల సమస్యలపైన ప్రభుత్వం కృషి చేయక,నిజమైన రెవెన్యూ సమస్యలను పరిష్కరించడం లేదన్నారు. తంబల్లపల్లెలో 22 (ఏ)క్రింద దళితుల భూములను రిజిస్టర్ చేసి ఇస్తున్నారని ఆయన దుయ్యబట్టారు.మహిళలు,పేదలను వదలడం లేదన్నారు. విద్యార్థులకు న్యాయం చెయ్యడం లేదు, ప్రజల ఆరోగ్యాన్ని నిర్లక్ష్యం చేస్తున్నారని, కల్తీ మద్యం వల్ల కుటుంబాలునాశనంఅవుతున్నా యని ధ్వజమెత్తారు. ప్రతి మహిళకు నెలకు రూ 1500 ఇస్తామని చెప్పిన హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మహిళలకు చేయూత,ఆసరా, ఈబిసి నేస్తం,కాపునేస్తం తదితర పథకాల ద్వారా ఆర్థికసహాయం అందేదని ,ఇప్పుడు ఆ పథకాలును అందివ్వడం లేదని ఆయన ధ్వజమెత్తారు.



# ప్రజలు మెచ్చిన జననేత మాజీ మంత్రి పెద్దిరెడ్డి

- కొనియాడిన వైఎస్సార్సీపీ నేతలు



**మదనపల్లె,మేజర్న్యూస్ :** మాజీ మంత్రి,వైయస్సార్సీపీ రాష్ట్ర రీజినల్ కోఆర్డినేటర్,పుంగనూరు ఎమ్మెల్యే పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి.శనివారం మదనపల్లి పట్టణం, బెంగళూరు బస్టాండ్ సమీపంలోని వైఎస్సార్సీపీ కార్యాలయం ముందు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి జన్మదిన సందర్భంగా పెద్ద ఎత్తున కేక్ కటింగ్, అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మదనపల్లి నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త నిస్సార్ అహమ్మద్ ముఖ్యఅతిథిగా హాజరు కాగా,వైఎస్ఆర్సిపి రాష్ట్ర మేధావుల ఫోరం కార్యదర్శి వి.ఎస్ రెడ్డి,సీనియర్ నాయకులు మయూరి రఘునాథరెడ్డి,రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి ఆవుల మల్లికార్జున విచ్చేశారు.పార్టీ ముఖ్య నాయకులు,కార్యకర్తల సమక్షంలో కేక్ కటింగ్, అన్నదానం నిర్వహించి పెద్దిరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబానికి ఎప్పుడు అండగా నిలుస్తున్న పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి తాను ఎప్పుడూ నడుస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెద్దిరెడ్డి కుటుంబానికి పెద్దఎత్తున అనుచర వర్గం ఉందన్నారు.ప్రస్తుత కూటమి ప్రభుత్వం వీరి కుటుంబంపై ఎన్ని కక్ష సాధింపులు, అక్రమ అరెస్టులు చేసిన భయపడరని తెలియజేశారు.ఉమ్మడి చిత్తూరు జిల్లాలో వైయస్ఆర్సీపీకి పెద్ద దిక్కుగా ఉన్న పెద్దిరెడ్డి కుటుంబం వెంటే పార్టీ క్యాడర్ పనిచేస్తుందని తెలిపారు.75 సంవత్సరాల వయసులో కూడా పార్టీ పటిష్టత,బలోపేతం,కార్యకర్తల కోసం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనునిత్యం కృషి చేస్తున్నట్లు కొనియాడారు.వీరి నాయకత్వంలో తాము పని చేయడం అదృష్టంగా భావిస్తున్నట్లు వారు స్పష్టం చేశారు.ఎంతో వైభవంగా, అట్టహాసంగా పెద్దిరెడ్డి పుట్టినరోజు వేడుకలను వైసిపి నాయకులు,ప్రజా ప్రతినిధులు,కార్యకర్తలు జరుపుకోవడం సంతోషాన్నిస్తుందని తెలిపారు.



# ఆయుర్వేద ఆసుపత్రి నిర్మించి పేద ప్రజలకు ఉచిత వైద్యం



## నూరుల్లా ట్రస్ట్ అధినేత. అబ్దుల్ క్వారీ సుహాన్

**ఒంటిమిట్ట మేజర్న్యూస్ :** ఒంటిమిట్ట మండలం మలకాటుపల్లి క్రాస్లో వెలసిన జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ ఛైర్మెన్ డా.క్వారీ అబ్దుల్ సుభాన్ కడప, అక్టోబర్ 11(కందనవోలు)ఉభయ తెలుగు రాష్ట్రాల ఇజ్తిమా సమావేశాలు 2026 జనవరిలో కడపలో నిర్వహిస్తున్నట్లు జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ చైర్మన్, ప్రముఖ ఆయుర్వేద వైద్యనిపుణులు డాక్టర్ క్వారీ అబ్దుల్ సుభాన్ తెలిపారు.శనివారం నూరాబాద్ లోని మదరసా జామియా నూరుల్ ఇస్లాం ఆవరణలో పేదలకు ఆర్థిక సహాయం, ఆయుర్వేద మందులు, పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ జామియా నూరుల్లా ఇస్లామిక్ ట్రస్ట్ ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేస్తున్నట్లు తెలిపారు.అల్లా అనుగ్రహం లేనిదే ఏ పని చేయలేమ న్నారు. పేదలకు ఉచితంగా ఆయుర్వేద వైద్యాన్ని అందిస్తున్నామని తెలిపారు.ఆయుర్వేద ఆసుపత్రి నిర్మించి పరిసర ప్రాంతాల ప్రజలకు ఉచిత వైద్యం అందిస్తామని చెప్పారు. ఉభయ తెలుగు రాష్ట్రాల ఇజ్తిమాకు డిల్లీ , హైదరాబాద్ నుంచి మత పెద్దలు వస్తారని తెలిపారు.ప్రతి ఒక్కరు మానవత్వంతో జీవించాలని, సృష్టికర్తను ప్రార్థించాలని తెలిపారు .పేదల పట్ల సానుభూతితో ఉండాలని సూచించారు.జనవరి 24,25,26 తేదీలలో కడపలో ఉభయ తెలుగు రాష్ట్రాల ఇజ్తిమా 5 లక్షల మందితో నిర్వహిస్తున్నట్లు వివరించారు. అనంతరం పేదలకు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ప్రజలు, దివ్యాంగులు,ఇమామ్ లు,మౌజన్లు పాల్గొన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు పేదలకు ఉచిత వైద్యం

కనుపర్తి చందు

**చిట్వేలి, మేజర్న్యూస్ :** తండ్రికి తగ్గ తనయుడు సేవాగుణంలో ఉన్నతమైన మనసున్న వ్యక్తి మారుమూల గ్రామాలలో ఉన్న గిరిజనులకు నిరుపేదలకు ప్రథమచికిత్స కేంద్రాలయం ద్వారా ఉచిత వైద్యం అందిస్తున్నారు. శనివారం, మండలంలోని పలు గిరిజన కాలనీలో నివాసముంటున్న ప్రజలకు కనుపర్తి చందు, ప్రథమ చికిత్స కేంద్రాలయంలో ఉచితంగా వైద్యం అందించారు. మందులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిట్వేలి శివాలయం ప్రక్కన కనుపర్తి ప్రథమ చికిత్స కేంద్రాలయం ఉందని మా తాత, తండ్రి, వారి స్ఫూర్తితో పేద ప్రజలకు ఉచితంగా మందుల పంపిణీ ప్రథమ చికిత్స చేయడం జరుగుతుందన్నారు. వర్షాకాలన్ని దృష్టిలోపెట్టుకొనిప్రజలుఅప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. మన పరిసరాలు శుభ్రంగా ఉన్నప్పుడు మన ఆరోగ్యం కూడా బాగుంటుందని తెలియజేశారు.కార్యక్రమంలో గిరిజన కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

